నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గురువారం
05 సెప్టెంబర్
2024
పేజీలు 8
గుంటూరు పల్నాడు



# వ్యవసాయ శాఖలో ముడుపుల భాగోతం





- గుంటూరు జిల్లాలో చేస్తలుడిగిన వ్యవసాయ శాఖ
- పురుగుమందుల షాపుల వద్ద కాసుల వసూళ్లు
- నకిలీ మందులు విక్రయించే వ్యాపారులకు అండదండలు
- జిల్లా వ్యవసాయ శాఖలో లంచావతారం
- నకిలీ బయో కంపెనీలతో దోస్త్ రైతుల నోట్లో దుమ్ము

గుంటూరు జిల్లా వ్యవసాయ శాఖలో. యదేచ్ఛగా కమిషనర్ బాగోతం సాగుతున్నట్లు తెలుస్తోంది. దీంతో జిల్లాలో ఎరువులు, పురుగుమందుల వ్యాపారు లు. రైతులను ఎడాపెడా దోచుకుంటున్నారు. కొంతమంది జిల్లా స్థాయి వ్యవసాయ శాఖ అధికారులు వ్యాపారులతో చేతులు కలపడంతో ఈ పరిస్థితి దాపురించింది. గత రెండు సంవత్సరాల నుంచి జిల్లాలో అనేకమంది నకిలీ వ్యాపారులు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చి నకిలీ బయోమందులను, అనుమతి లేని బయో స్టిములేట్లను తయారుచేసి . విక్రయిస్తున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. వ్యవసాయ శాఖలో జరుగుతున్న అక్రమాలపై ఎక్కడ నుంచైనా. విజిలెన్స్ అధికారులకు సమాచారం వచ్చి వారు దాడులు చేసే సమయానికి ముందుగానే అక్రమార్కులకు లీక్ చేస్తున్న ఘనులు వ్యవసాయ శాఖలో ఉన్నారంటే వాళ్ల పనితీరు ఏమిటో ఇట్టే అవగతం చేసుకోవచ్చు. గత రెండేళ్ల నుంచి జిల్లా వ్యాప్తంగా మునిపెన్నడూ లేని విధంగా కొంతమంది పురుగుమందుల వ్యాపారులు నకిలీ బయోస్ స్టిములె ట్లను అక్రమంగా వక్రమార్గంలో తయారుచేసి రైతులకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నా గుంటూరు జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. గత రెండేళ్ల నుంచి జిల్లా వ్యాప్తంగా సుమారు రూ. 10 కోట్ల విలువచేసే బయోస్తిమ్యు లెట్లను విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నా వ్యాపారులపై ఎలాంటి మిగతా 2వ పేజీలో



**గుంటూరు జిల్లా వ్యవసాయ శాఖలో లంచావతారులు పెరిగిపోతున్నారు. ఎరువులు, పురుగుమందుల షాపులు, బయో కంపెనీల వద్ద పెద్ద ఎత్తున కాసులు గుంజి రైతులకు ద్రోహం చేస్తున్నారు. ఎరువులు బయో షాపుల యాజమాన్యాల వద్ద శాంపిల్స్ సేకరణలో ప్రతి శాంపిల్ కి రూ. 700 నుండి రూ. 1000 వసూలు చేస్తున్నారు. దీంతో వ్యాపారులు మట్టి అమ్మినా దానిని మంచి మందుగా చిత్రీకరించి ల్యాబ్ పరీక్షల్లో ఫలితాలు ఇస్తున్న ఘనులు ఈ జిల్లాలోనే ఉన్నారు. నకిలీ పురుగు, బయో, బయోస్టిములేట్ లు ఎలాంటి అనుమతులు లేకుండా తయారు చేస్తున్న వ్యాపారులతో చేతులు కలిపి రైతులకు ద్రోహం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ తంతు కొనసాగుతున్నా అధికారులు చోద్యం చూస్తున్నారు. కలెక్టర్, ఉన్నతాధికారులకు తప్పుడు రిపోర్టులు పంపుతున్నారు. విజిలెన్స్ అధికారులకు ముందుగా సమాచారం ఇస్తే దాన్ని లీక్ చేసి మందుల షాపులకు ముందుగా చేరవేస్తున్నారు. గత ఏడాది జిల్లాలో పెద్ద ఎత్తున దాడులు చేసి పట్టుకున్న బయో స్టిమ్లేట్ అక్రమార్కులతో జిల్లా వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు చేతులు కలిపారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వ్యవసాయ శాఖకు పట్టిన ముడుపుల జబ్బు వదిలించకపోతే జిల్లాలో రైతులు పెద్ద ఎత్తున దెబ్బతినే ప్రమాదం ఉంది.... జిల్లా వ్యవసాయ శాఖలో అధికారుల పనితీరుపై కలెక్టర్, వ్యవసాయ శాఖ మంత్రి ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే..**

ఉమ్మడి గుంటూరు జిల్లా నేటి దినపత్రిక, సూర్య బ్యూరో




## వరద బాధితులకు విజ్ఞాన్స్ వర్సిటీ చేయూత

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ విజయవాడలోని వరద బాధితులకు చేయూతగా ఆహారాన్ని అందించామని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యూనివర్సిటీ నుంచి వరుసగా రెండో రోజు ఏర్పాటు చేసిన ప్రత్యేకమైన 6 బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీ తరుపున వరద బాధితుల కోసం 10వేల కిచిడీ, పెరుగన్నం, వాటర్ ప్యాకెట్లను ప్రత్యేకంగా ప్యాకెంగ్ చేయించి బాధితులకు అందించామన్నారు. ఇది కష్ట సమయమని, ప్రతి ఒక్కరూ స్పందించాల్సిన తరుణమన్నారు. ప్రకృతి వైపరీత్యం వల్ల ప్రజలు పడుతున్న కష్టాలు ఎవరికీ రాకూడదన్నారు. అలాగే ప్రజలందరూ మానవసేవే మాధవసేవ అనే సిద్ధాంతంతో ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పిల్లల్లో మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారం దోహదం

- పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు వెల్లడి
- ఘనంగా ప్రారంభమైన పౌష్టికాహార మాసోత్సవం



**పల్నాడు జిల్లా మెడికల్, మేజర్ న్యూస్**

పౌష్టికాహారంతో పాటు వ్యాయామం ద్వారా పిల్లల్లో మానసిక ఉల్లాసం, ఏకాగ్రత పెంచవచ్చని పల్నాడు జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు చెప్పారు. . బుధవారం స్థానిక నరసరావుపేటలోని శంకర బారతి పురం జిల్లా పరిషత్ పాటశాలలో మహిళాభివృద్ధి , శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో నిర్వహించిన పౌష్టికాహార మాసోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ -1 నుండ 30 వ తేది వరకు పౌష్టికాహార మాసోత్సవం నిర్వహిస్తామన్నారు. . పౌష్టికాహారం పై అవగాహన కల్పించడం ఈ మాసోత్సవం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. అందులోభాగంగా రక్త హీనత పై అవగాహన కల్పించడం, రక్త పరీక్షలు నిర్వహించి నివారణ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. గ్రోత్ మానిటరింగ్, కాంప్లిమెంటరీ ఫీడింగ్, పోషణ్ భి పాడాయి భి,సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం, ఓవర్ ఆల్ న్యూట్రిషన్ వంటి వి ముఖ్య ఉద్దేశం అన్నారు. స్కూళ్ళలో ఇచ్చే పౌష్టికాహారాన్ని సవినియోగం చేసుకోవాలనారు. రక్త హీనత వల్ల నీరశంగా ఉండడం , ఏకాగ్రత లేకపోవడం, నిస్సత్తువ వంటి లక్షణాలు ఉంటాయన్నారు. సాంకేతికతను వినియోగించుకోవడం ద్వారా ప్రతి 2 నెలలకు ఒకసారి రక్త పరీక్షలు నిర్వహించి రక్త హీనత ఉన్న వారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. స్కూలు వద్ద, ఇంటి వద్ద, గ్రామాలలో పర్యావరణాని పరిరక్షించాలన్నారు. ప్రతి విద్యార్థి చే చెట్లు నాటించి వారికే మొక్కల సంరక్షణ భాద్యత అప్పగించాలన్నారు. పచ్చ దనం పెంపు ద్వారా ఆక్సీజన్ అందుతుందని తద్వారా పరిసుద్దమైన గాలి వీస్తుందన్నారు. ఐ.సి.డి.యస్ ప్రాజెక్ట్ అధికారి ఉమా రాణి మాట్లాడుతో పౌష్టికాహార మాసోత్సవాల పై వివరించారు. జిల్లా వైద్యాధికారి డా. బి. రవి మాట్లాడుతూ రక్త హీనత పే అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమములో జిల్లా విద్యా శాఖాధికారి వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొనారు. అనంతరం పిల్లలలో రక్తపరీక్షలను పరిశీలించారు అదేవిధంగా పౌష్టికాహారం పై ఏర్పాటుచేసిన ప్రత్యేక స్టాల్ ను తిలకించారు.

## పంట పొలాలను ఈ కేవైసీ చేయించుకోండి : ఏడీఏ



**పొన్నూరు, మేజర్ న్యూస్ :** పొన్నూరు పరిసర ప్రాంతాల్లోని రైతులు తమ పంటలను ఈ కేవైసీ చేయించుకోవడం ద్వారా అన్ని పథకాలలో అర్హత సాధించవచ్చని వ్యవసాయ సహాయ సంచాలకులు వి రామకోటేశ్వరి తెలిపారు. పొన్నూరు సబ్ డివిజన్ పరిధిలో పొన్నూరు, చేబ్రోలు మండలాల్లో ఇప్పటివరకు 37194 ఎకరాల్లో పంట వేశార అని, రైతులు వేసిన పంటను వ్యవసాయ శాఖ సిబ్బంది ఈ పంట లో నమోదు చేసే కార్యక్రమాన్ని గత నెల రోజుల నుంచి చేపడు తున్నట్లు ఆమె తెలిపారు. ఇప్పటి వరకు 31487 ఎకరాల్లో రైతులు ఈ పంట లో తమ వివరాలు నమోదు చేసుకున్నార అని. పంట వేసిన ప్రతి రైతు ఈ పంట లో తమ వివరాలు నమోదు చేసుకొని ఆధార్ తో ఈ కేవైసీ పూర్తి చేసుకోవాల లని ఆమె కోరారు. ఈ పంట లో నమోదు చేసుకున్న రైతులు ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా అందించే అన్ని పథకాలకు అర్హులవుతార అని ఆమె పేర్కొన్నారు కావున పొన్నూరు మరియు చేబ్రోలు మండలాల్లో ఇప్పటివరకు పంట వేసిన రైతులందరు రాబోయే రెండు రోజులలో తప్పనిసరిగా రైతు సేవా కేంద్రాల సిబ్బంది ద్వారా ఈ పంట లో తమ వివరాలు నమోదు చేసుకొని ఈ కేవైసీ ని కూడా పూర్తి చేసుకోవాలని వ్యవసాయ శాఖ తెలియజేస్తున్నట్లు వ్యవసాయ సహాయ సంచాలకులు వి రామకోటేశ్వరి తెలిపారు.

## పవన్ కల్యాణ్‌ని విమర్శించే నైతిక అర్హత వైసీపీ నేతకు లేదులి

**జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి**



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ప్రజలు ఆపదలో ఉన్నారని తెలిస్తే పవన్ కల్యాణ్ అరక్షణం కూడా ఆగే మనిషి కాదని గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాలకు పవన్ కల్యాణ్ వస్తే సహాయక చర్యలకు ఆటంకం కలుగుతుందన్న అధికారుల సూచన మేరకే ఆయన పరామర్శకు వెళ్లలేదన్నారు. పవన్ కల్యాణ్ వరద బాధితులను పట్టించుకోవటం లేదంటూ వైసీపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బుధవారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. పవన్ కల్యాణ్ ను విమర్శించడం అంటే ఆకాశం మీద ఉమ్మి వేసినట్లేన్నారు. అధికారంలో ఉన్నప్పుడు పరదాల మాటున , హెలికాప్టర్ లో తిరిగిన జగన్ కు ఇప్పుడు ప్రజలు గుర్తుకొస్తున్నారంటూ అంటూ ఎద్దేవా చేశారు. రైతుల్ని పరామర్శించటానికి పొలాల్లో స్టేజీలు కట్టించిన పనికిమాలిన నాయకుడు ఎవరన్నా ప్రపంచంలో ఉన్నారంటే అది జగనే నంటూ విమర్శించారు. తమ స్వార్థ రాజకీయాల కోసం అన్నమయ్య డ్యామ్ లో సామార్ధ్యానికి మించి నీటిని నిల్వ చేసి డ్యామ్ కూలిపోవటానికి కారణమైంది వైకాపా ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. డ్యామ్ కూలటంతో మనుషుల్ని , ఆస్తుల్ని కోల్పోయిన అభాగ్యులను అధికారంలో ఉన్నప్పుడు ఏ రోజున్నా పట్టించుకోని వైసీపీ నేతలు పవన్ కల్యాణ్ ను విమర్శించడం సిగ్గుచేటన్నారు. పవన్ అంటే సేవ , సాయం , భరోసా గుర్తుకొస్తాయని జగన్ ను తలుచుకుంటే హత్యలు , దాష్టీకాలు , దోపిడీలు కళ్లముందు కదులుతాయని దుయ్యబట్టారు. కూటమి నేతలంతా వరద సహాయక చర్యల్లో మునిగిపోయి ఉంటే వైసీపీ నేతలు హైకోర్టు , సుప్రీంకోర్టు చుట్టూ బెయిల్ కోసం తిరుగుతున్నారన్నారు. వరద బాధితుల సాయానికి తెలంగాణకు కోటి , ఆంధ్రప్రదేశ్ కు కోటితో పాటూ ముంపుకు గురైన 386 పంచాయితీలకు లక్ష చొప్పున మొత్తం ఆరుకోట్ల సొంత డబ్బును ఇచ్చి అపర దాన కర్ణుడిగా మరోసారి పవన్ వినుతికెక్కారని కొనియాడారు. జగన్ కానీ ఆ పార్టీ నేతలు కానీ ప్రజలకు అర కాణీ అన్న సాయం చేసిన సందర్భం లేదన్నారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా మేమున్నామంటూ పవన్ కల్యాణ్ కుటుంబంలోని చిరంజీవి , నాగబాబు, రామ్ చరణ్ , అల్లు అర్జున్ , వరుణ్ తేజ్ , సాయి ధరమ్ తేజ్ తో పాటూ ఇంటి కోడలైన ఉపాసన సైతం ముందుకొచ్చి పెద్దఎత్తున ఆర్ధిక సాయం చేస్తుంటారన్నారు. మరి జగన్ కానీ ఆయన భార్య భారతి కానీ వాళ్ళ నాన్న , తాత , ముత్తాత కానీ ఏ రోజున్నా ఒక్క రూపాయి దానం చేసిన చరిత్ర లేదన్నారు. పిల్లికి బిచ్చం పెట్టని నేతలు , మనసు , మానవత్వం లేని పాపాత్ములంతా వైకాపాలోనే ఉన్నారని ధ్వజమెత్తారు. ప్రజల కోసం దేశం కోసం తన బిడ్డల భవిష్యత్ కోసం దాచిన డబ్బులు కూడా దానం చేసిన పవన్ కల్యాణ్ ను విమర్శిస్తే ప్రజాగ్రహానికి గురికాక తప్పదంటూ వైసీపీ నేతల్ని హెచ్చరించారు. పవన్ కల్యాణ్ ని విమర్శించడం మాని ఆయన చేసిన గుప్త దానాల గురించి ప్రచారం చేస్తే వైసీపీ నేతలకు కాస్తన్నా పుణ్యం వస్తుందని ఆళ్ళ హరి అన్నారు.

# ముంపుకు గురైన ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**పెదకాకాని మేజర్ న్యూస్ :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పెదకాకాని మండలంలో ముంపుకు గురైన ప్రాంతాలను బుధవారం గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి క్షేత్రస్థాయిలో పరిశీలించారు వరద ముంపుకి గురైన ప్రాంతాలు సుందరయ్య కాలనీ దర్గా ప్రాంతాలలో పర్యటించి సుందరయ్య కాలనీలో ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకున్నారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ గత ఐదు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు ఒకేసారి ముంచేటటంతో సుందరయ్య కాలనీ లో నివాసాలన్నీ మునిగిపోయి కట్టుబట్టలతో వారందరినీ రెవెన్యూ అధికారులు పునరావాస కేంద్రాలకు తరలించారని భోజనం మంచినీరు సౌకర్యం ఏర్పాటు చేశారని కాలనీలో వరద నీరు తగ్గటంతో తిరిగి కాలనీవాసులు వారి ఇళ్ళకి చేరుకొని ఇంటిలో మేటేసిన బురద తొలగించి ఇంటిలో నివాసం ఉండే ప్రయత్నం చేస్తున్నారని బాధితుల సామానులు నిత్యవసర వస్తువులు పిల్లల బుక్స్ నీటిలో నానిపోయాయని శివాజీ కలెక్టర్ నాగలక్ష్మి దృష్టికి తీసుకు వచ్చారు. అనంతరం మెమోరాండం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ రేపు వీలైనంత త్వరగా బియ్యం కందిపప్పు చెక్కెర నిత్యవసర సరుకులు ఇస్తామని వర్షానికి దెబ్బతిన్న ఇండ్లు ఎస్టిమేషన్ వేసి ప్రభుత్వం ఇచ్చే సహాయం అందరికీ చేరేలాగా చర్యలు తీసుకుంటామని అన్నారు అనంతరం ఉప్పలపాడు పొలాలు పరిశీలించారు ఈ కార్యక్రమంలో పెద్దకాకాని మండల తాసిల్దార్ పి కృష్ణ కాంత్ ఎండిఓ మల్లికార్జునరావు పంచాయతీ కార్యదర్శి రాజా రమేష్ హౌసింగ్ పీడీ వీఆర్వోలు గ్రామపంచాయతీ ఉపసర్పంచి వలివేటి మురళి తదితరులు పాల్గొన్నారు

## కష్టకాలంలో ఆదుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది : ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



గత నాలుగు రోజుల క్రితం ఎడతెరి లేకుండా కురిసిన వర్షాలకు విజయవాడలో పలు ప్రాంతాలు జలమయమై ఇళ్లలో నీరు చేరి వంట వండుకునే పరిస్థితి లేని బాధితులకు తమ వంతు సహాయం అందించేందుకు స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరూ ముందుకు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. బుధవారం గుంటూరు తూర్పు శాసనసభ్యులు మొహమ్మద్ నసీర్ గారి సౌజన్యంతో గుంటూరు ఫ్యాన్సీ మర్చంట్ అసోసియేషన్ మరియు స్వచ్ఛంద సంస్థల సహకారంతో విజయవాడ వరద బాధితుల కోసం 14,500 లీటర్ల పాలు, పదివేల భోజన ప్యాకెట్లు, 14 వేల వాటర్ బాటిళ్లు, 5000 బిస్కెట్ ప్యాకెట్లు, కొవ్వొత్తులు, దోమల అగర్బత్తులు, తో ఉన్న వాహనాలను ఎమ్మెల్యే నసీర్ పచ్చ జెండా ఊపి వరద బాధితుల కోసం తరలించడం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ విజయవాడ ప్రాంతంలో ఇంతటి దారుణమైన వరదలు వచ్చిన సందర్భాలు లేవని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. తన పిలుపుమేరకు ముందుకు వచ్చిన ఫాన్సీ మార్చండి అసోసియేషన్ వారికి మరియు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన తమ వంతు సాయం చేసిన వారికి ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో 34వ డివిజన్ అధ్యక్షులు సిటీ బస్ బాబు, కార్పొరేటర్ పోతురాజు సమత, కొనకళ్ల సత్యం, జుజ్జూరి శేష ప్రభాకర్ రావు, రామకృష్ణ, నిరంజన్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖలో ముడుపుల భాగోతం

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు తీసుకున్నారనే దానిపై సమాచారం లేదు. ఇలాంటి అక్రమార్కులను అదుపు చేస్తే వ్యవహారంలో వ్యవసాయ శాఖ పూర్తిగా చేతులెత్తేసినట్లు తెలుస్తోంది. పొన్నూరు, గుంటూరు, మేడికొండూరు, తెనాలి, మంగళగిరి వంటి ప్రాంతాల్లో గత ఏడాది పెద్ద ఎత్తున విజిలెన్స్ దాడులు చేసి నిల్వ ఉన్న పురుగు మందులను, అనుమతి లేని పురుగు మందులను, బయో స్టిములెట్లను, స్వాధీనం చేసుకున్న అలాంటి అక్రమార్కులపై కేసులు కట్టడంలో వ్యవసాయ శాఖ పూర్తిగా విఫలమైంది. ఇక శాంపిల్స్ సేకరణలో పురుగుమందుల వ్యాపారం నుంచి జిల్లా లో ఉన్న మండల వ్యవసాయ శాఖ అధికారులు, పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. శాంపిల్ తీసిన ప్రతిసారి ఒక్కొక్క పురుగు మందుల షాపు యాజమాన్యం నుండి రూ. 700 నుంచి రూ. 1000 చొప్పున వసూలు చేస్తున్నట్లు అత్యంత విశ్వసనీయంగా తెలిసింది. కొంతమంది జిల్లా స్థాయి వ్యవసాయ శాఖ అధికారుల కు తెలిసినా ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదని చెబుతున్నారు. ప్రతి ఏటా జిల్లాలో ఉన్న పురుగుమందుల షాపుల నుండి శాంపిల్స్ సేకరించే సమయంలో పెద్ద ఎత్తున వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది రూ. లక్షల అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు సమాచారం అందుతోంది. ఇక పొరుగు రాష్ట్రాల నుంచి అనుమతి లేని బయో ఎరువులు, పురుగుమందులను గుంటూరుకు తీసుకొచ్చి కొంతమంది వ్యాపారులు యదేచ్ఛగా రైతులకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. జిల్లాలో నకిలీ బయో పురుగు మందులు విక్రయిస్తున్న అక్రమార్కుల వివరాలు జిల్లా వ్యవసాయ శాఖ అధికారులకు తెలిసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని రైతుల వాపోతున్నారు. గుంటూరు నగరంలో అనేకమంది పురుగుమందుల వ్యాపారులు అక్రమంగా ఇలాంటి వ్యాపారాలు చేస్తున్నా వ్యవసాయ శాఖ ఏమాత్రం పట్టించుకోవడం లేదు. గతంలో ట్రాన్స్పోర్ట్ వాహనాల్లో జిల్లాకు పెద్ద ఎత్తున అనుమతి లేని బయో పురుగుమందులను తరలించి వ్యాపారం చేస్తున్నా వారి పట్ల వ్యవసాయ శాఖ అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారనే. ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గత ఏడాది పొన్నూరు నియోజకవర్గం కట్టెంపూడి, తాళ్లపాలెం వద్ద సుమారు రూ. 1.10 కోట్ల విలువ చేసే బయోస్టిములేట్లను అక్రమంగా తయారు చేస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని వ్యవసాయ శాఖ అధికారులు కేసును నీరు కార్చినట్లు తెలుస్తోంది. ఈ కేసులో నిందితులను కొంతమంది జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు రక్షించినట్లు అప్పట్లోనే వార్తలు వచ్చాయి. దీని వెనుక జిల్లాకు చెందిన ఒక వ్యవసాయ శాఖ అధికారి హస్తం కూడా ఉన్నట్లు సమాచారం. గుంటూరులోని మారుతి నగర్ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున బయోస్ టిమ్యులేట్లను కొంతమంది వ్యాపారులు తయారు చేస్తున్నట్లు సమాచారం ఉంది. వ్యవసాయ శాఖ అధికారులు లంచాలకు మరిగి అక్రమ వ్యాపారులతో చేతులు కలపడం వల్ల ఈ పరిస్థితి దాపురించింది . కేసుల నుంచి ఎలా తప్పించుకోవాలో కూడా వ్యవసాయ శాఖ అధికారులు అక్రమార్కులకు సూచిస్తున్నట్లు సమాచారం ఉంది. ఎరువులు, పురుగుల వ్యాపారులు అక్రమాలకు పాల్పడి కాసులతో జేబులు నింపుకుంటుంటే వారి దగ్గర లంచాలు అందిన కాడికి పుచ్చుకొని వ్యవసాయ శాఖ అధికారులు రక్షిస్తున్నట్లు సమాచారం. ఇక జిల్లావ్యాప్తంగా పురుగుమందులు, ఎరువుల షాపుల నుండి సేకరించాల్సిన శాంపిల్స్ వ్యవహారంలో కూడా పెద్ద ఎత్తున మతలబు చోటు చేసుకుంటోంది. వ్యవసాయ శాఖ అధికారులు పురుగు మందుల శాంపిల్స్ సేకరించే సమయంలో సంబంధిత పురుగుమందు కంపెనీల వారు ముందుగా పంపిన శాంపిల్స్ ను తీసుకొని పరీక్షలకు పంపిస్తున్నట్లు సమాచారం. ఆ తర్వాత నకిలీ పురుగుమందులను షాపు నిర్వాహకులు విక్రయిస్తున్నా గుంటూరు జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు గుడ్డప్పగించి చూస్తున్నారే తప్ప ఎలాంటి చర్యలు లేవు. ప్రతి మండలంలో ఎరువులు, పురుగు మందు షాపుల నిర్వాహకులు శాంపుల్స్ తీసిన ప్రతిసారి వ్యవసాయ శాఖ అధికారులకు పెద్ద ఎత్తున మామూలు కూడా ముట్ట చెబుతున్నారు. ఇక తెలంగాణ జిల్లాల నుంచి కూడా పెద్ద ఎత్తున నకిలీ బయో మందులు గుంటూరు జిల్లాకు తరలివస్తున్నాయి. ప్రతి ఏటా ఈ తంతు జరుగుతున్నా ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఆర్టీసి బస్సులు, రవాణా వాహనాల ద్వారా హైదరాబాద్ నుంచి ప్రతి ఏటా నకిలీ బయో పురుగుమందులు జిల్లాకు విచ్చలవిడిగా చేరుతున్నాయి. ఏ ఏ ట్రాన్స్పోర్ట్ కంపెనీల నుండి ఈ నకిలీ మందులు జిల్లాకు తరలి వస్తున్నాయో గుంటూరు జిల్లా వ్యవసాయ శాఖ అధికారులకు తెలియంది కాదు. ఇక జిల్లాలో పలువురు పురుగుమందుల వ్యాపారులు వ్యవసాయ శాఖ అధికారుల అండదండలతో ఒక బయోమందు తయారీకి అనుమతి తీసుకుని పలు రకాల బయో మందులు. తయారుచేసి విచ్చలవిడిగా అమ్ముకాలు చేస్తున్నా వ్యవసాయ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. అసలే వ్యవసాయ ఖర్చులు పెరిగిపోయి, గిట్టుబాటు కాక కుదేలవుతున్న రైతులకు చేయూతనివ్వాల్సిన వ్యవసాయ శాఖ అధికారు లు . చేష్టలు ఉడిగినట్లు వ్యవహరించడం ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు.

# వరద బాధితులకు పెమ్మసాని ఫౌండేషన్ చేయూత..





**తుళ్లూరు మేజర్ న్యూస్ :** వరద బాధితులకు పెమ్మసాని ఫౌండేషన్ చేయూతనిస్తోంది. ఇళ్లు నీట మునిగి పునరావాస కేంద్రాల్లో తల దాచుకున్న వారికి మేమున్నామనే భరోసా ఇస్తోంది. పెమ్మసాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెమ్మసాని రవిశంకర్ స్థానిక ఎమ్మెల్యే తాడికొండ శ్రావణ్ కుమార్ తో కలిసి తాడికొండ నియోజకవర్గంలో రెండు వేల మందికి రగ్గులు బుధవారం పంపిణీ చేశారు. తొలుత వెంకటపాలెం ఎంపీపీ ఎలిమెంటరీ స్కూల్ పునరావాస కేంద్రానికి చేరుకున్న రవిశంకర్ అక్కడ వరద బాధితులతో మాట్లాడారు. అక్కడ వంద మందికి రగ్గులు పంపిణీ చేశారు. అనంతరం తాళ్లాయపాలెం ఎస్సీ కాలనీలోని పునరావాస కేంద్రంలో 400 మందికి, ఉద్దండరాయునిపాలెం బాప్టిస్టు చర్చిలోని పునరావాస కేంద్రంలో 450 మందికి, లింగాయపాలెంలో 400 మందికి, రాయపూడిలో 300 మందికి, హరిశ్చంద్రాపురంలో

- **2 వేల మందికి రగ్గులు, మంచినీటి బాటిళ్ల పంపిణీ**
- **సమస్యలు అడిగి తెలుసుకున్న పెమ్మసాని రవిశంకర్**

300 మందికి రగ్గులు, మంచినీటి క్యాన్లు పంపిణీ చేశారు.

**అధైర్య పడొద్దు.. పిలుపు దూరంలో ఉంటాం**

ఎన్నడూలేని విధంగా సెప్టెంబర్ లో అధిక శాతం వర్షపాతం నమోదైందని, దీంతో వరద చుట్టుముట్టిందని పెమ్మసాని రవిశంకర్, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ అన్నారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న వరద బాధితులతో రవిశంకర్ మాట్లాడారు. ప్రభుత్వ పరంగా అందుతున్న సహాయ సహకారాల గురించి అడిగి తెలుసుకున్నారు. 2-3 రోజుల్లో సాధారణ పరిస్థితులు ఏర్పడతాయని, ధైర్యంగా ఉండాలని సూచించారు. ఏ చిన్న కష్టమొచ్చినా పిలుపు దూరంలో ఉంటామని, పెమ్మసాని ఫౌండేషన్ ద్వారా చేయూతనిస్తామని భరోసా కల్పించారు.

**రూ.50 వేలు విరాళం**

వరద బాధితుల సహాయార్థం పెద పరిమికి చెందిన టీడీపీ నేత కావూరి దాసు రూ.50 వేలు చెక్కు విరాళంగా అందజేశారు. సీఎం చంద్రబాబు నాయుడు గారు వరద బాధితుల కోసం అహర్నిశలు కష్టపడుతున్నారని, వారిని ఆదర్శంగా తీసుకుని విరాళం అందజేసిన దాసుకు ఈ సందర్భంగా పెమ్మసాని రవిశంకర్ అభినందనలు తెలియజేశారు. బాధితులకు ప్రతి ఒక్కరూ చేతనైనంత సాయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుళ్లూరు మండల పార్టీ ప్రెసిడెంట్ తనెకుల వెంకట సుబ్బారావు, పార్టీ సీనియర్ నేతలు బెల్లంకొండ నరసింహారావు, బెజవాడ రమేష్ తో పాటు స్థానిక మండల, గ్రామ స్థాయి టిడిపి నేతలు కూడా పాల్గొన్నారు.

# కాచి చల్లార్చిన నీటిని త్రాగండి.. ప్రతిరోజు శానిటేషన్ చేస్తాం

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధిలోని వరద ముంపుకు గురైన ప్రాంతాలను మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కమిషనర్ అలీమ్ బాషా, డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్తో కలసి బుధవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ అలీమ్ బాషా మాట్లాడుతూ మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ ప్రాంతంలో చాలా ప్రాంతాలకు వరద ముంపుకు గురయ్యాయని, లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మహానాడు ప్రాంతంలో వరద పూర్తిగా తగ్గిందని, చాలా చోట్ల ఇంట్లోకి నీళ్లు వచ్చి వస్తువులు పాడయ్యాయని, సచివాలయ సిబ్బందితో పరిశీలించే కార్యక్రమాన్ని చేపట్టామని, మొత్తం రెండు మూడు రోజుల్లో నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందజేస్తామని అన్నారు. మంత్రి నారా



లోకేష్ ఆదేశాల మేరకు ఇప్పటికి కొంతమంది దాతల సహాయంతో అక్షయపాత్ర సహకారంతో అల్పాహారంతో పాటు ఇతర ఆహార పదార్థాలు అందజేస్తున్నామని, వరద తగ్గిన ప్రాంతాల్లో శానిటేషన్ సిబ్బంది ద్వారా శుభ్రం చేయిస్తున్నామని కమిషనర్ అన్నారు. స్థానికులు కూడా శానిటేషన్ సిబ్బందికి సహకరించాలని, ఇళ్లల్లో వరద వల్ల తడిసిన వస్తువులను ఎక్కడపడితే అక్కడ వేయవద్దని, ఒక పక్కన పెడితే శానిటేషన్ సిబ్బంది తీసుకు వెళతారని తెలిపారు. మహానాడు ఇతర ప్రాంతాల్లో శానిటేషన్ మెరుగయ్యేంత వరకు బయట నుండి కూడా వాహనాలను తీసుకువచ్చి చెత్తాచెదారాన్ని తరలిస్తున్నామని, వర్షం వల్ల, వరదల వల్ల అంటువ్యాధులు కలిగే ప్రమాదం ఉందని అన్నారు. ఇప్పటికే ప్రభుత్వ వైద్యులు ఇంటింటికి తిరిగి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరిస్తున్నారని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలోని ప్రజలు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని, ఆహార పదార్థాలు నిల్వ ఉన్న వాటిని తినవద్దని ఆయన సూచించారు. వరద ముంపు ప్రాంతాల్లో ఇప్పటికే బ్లీచింగ్తో పాటు దోమలు వృద్ధి చెందకుండా మందులు పిచికారీ చేస్తున్నామని, ఇళ్ల మధ్య ఖాళీ స్థలాల్లో వరదనీరు నిల్వ ఉంటే ఆ నీటిని బయటకు తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## నాగేశ్వరరావు మరణం పార్టీకి తీరని లోటు ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్



**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** చిలకలూరిపేట మండలం కుక్కపల్లి వారిపాలెం గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల నాగేశ్వరరావు ఉదయం స్వర్గస్తులైనారు. బుధవారం ఈ విషయం తెలుసుకొని గ్రామంలోని వారి స్వగృహం వద్ద ఉంచిన నాగేశ్వరరావు పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన శాసనమండలి సభ్యులుమర్రి రాజశేఖర్. నార్నె హనుమంతరావు ,కట్టా నాగేశ్వరావు, పావులూరి వెంకటేశ్వర్ల, కంతెటి హనుమంతరావు, దేవరకొండ గోపి , తుమ్మలగుంట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో బాధితులకు ఆహారం పంపిణీ

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** నారా లోకేష్ అభిమాన సంఘం జాతీయ అధ్యక్షుడు ఆనంద్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళగిరి నియోజకవర్గంలోని తాడేపల్లి మండలం పెనుమాక గ్రామం ఇందిరానగర్ లో ఆహార పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. తాడేపల్లి మండల రెవెన్యూ డిపార్ట్మెంట్ సహకారంతో ఇటీవల సంభవించిన వరద ముంపు ఎక్కువగా గురైన కొండవీటి వాగు దగ్గర ఉన్న ఇందిరానగర్ లో దాదాపు 200 కుటుంబాలకు ఆహార పంపిణీ



చేశారు. అనంతపురము జిల్లా నుంచి వచ్చి ఇక్కడ చేస్తున్న సామాజిక కార్యక్రమాలను స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ సిబ్బంది మల్లికార్జున రెడ్డి, ఇందిర, గ్రామ సచివాలయ సిబ్బంది, అనంతపురము జిల్లా టిడిపి సీనియర్ నాయకులు దబ్బర నారాయణ, బ్రాహ్మణపల్లి ఆనంద్, మహేంద్ర, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను బాధితులను ఆదుకుందాం

**బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీలో డాక్టర్ షమ సుల్తానా**



**గుంటూరు మెడికల్, మేజర్ న్యూస్ :** అస్నా తుఫాను కారణంగా నివాస గృహాలు కోల్పోయి తినడానికి తిండి లేక ఇబ్బందులు పడుతున్న బాధితులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ షమ సుల్తానా పిలుపునిచ్చారు. తుఫాను బాధితులను ఆదుకునే నిమిత్తం పొన్నూరు నియోజకవర్గ పరిధిలోని నంబూరు యానాది కాలనీలో హోప్ విన్ హాస్పిటల్స్ వ్యవస్థాపకులు, జనరల్ అండ్ లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ నజీరుద్దీన్, చైర్మన్ డాక్టర్ షమ సుల్తానాల ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సుమారు 170 మంది బాధితులకు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ గత ఐదు రోజులుగా తుఫాను ప్రభావంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న బాధితులకు తమకు చేతనైన సాయం అందించాలని ప్రజలను ఆమె కోరారు. ఎమర్జెన్సీ మందులు కూడా త్వరలో అందజేయ నున్నట్లు తెలిపారు. దాతలు, స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు రావాలని ఆమె కోరారు. ప్రజలకు ఎటువంటి సహాయం కావాల్సి వచ్చినా తాను మరింత సాయాన్ని అందించేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆమె పేర్కొన్నారు. పిల్లలు అనారోగ్యంతో ఉంటే వారికి వైద్య సేవలు అందించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయటంలో తల్లిదండ్రుల పాత్ర కీలకమన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని వారికి విజ్ఞప్తి చేశారు. పేదల ఆరోగ్యానికి హోప్ విన్ హాస్పిటల్స్ భరోసాగా నిలుస్తుందని అన్నారు. ఏ అనారోగ్యం వచ్చిన అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించేందుకు హాస్పిటల్స్ ఎప్పుడు మీ ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హోప్ విన్ హాస్పిటల్స్ డాక్టర్స్, మేనేజర్, సిబ్బంది ఉన్నారు.

## తెదేపా రాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లో గుంటూరు జిల్లా తెలుగుయువత



**గుంటూరు, మేజర్ న్యూస్ :** జాతీయ తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు విజయవాడ ముంపు బాధితుల సహాయకార్యక్రమాలో గుంటూరు నుండి జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో భారీగా బస్సుల్లో తరలిన వెళ్లి చిట్టచివరి ప్రాంతాలలో సైతం నిరంతర సహాయకార్యక్రమాలలో తెలుగుయువత విద్యార్థులు. ఈ సందర్భంగా రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,యువనేత నారా లోకేష్ , పల్లా శ్రీనివాస్ ఆదేశాలతో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయం నిరంతర పర్యవేక్షణలో గుంటూరు జిల్లా తెలుగుయువత సభ్యులకు విజయవాడలోని 45,46,47 డివిజన్లలో మంత్రి కింజారపు అచ్చం నాయుడు ఇంచార్జ్ సమన్వయంతో మూడు డివిజన్ల సహాయ కార్యక్రమాల కోఆర్డినేటర్ గా తమను నియమించారని 45 లో ప్రత్తిపాటి పుల్లారావు ,46లో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి ,47 లో ప్రత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు తో సహాయక కార్యక్రమాలు ముమ్మరం చేస్తున్నామని పూర్తిగా ముంపు కంట్రోల్ లోకి వచ్చేదాకా ఇక్కడే ఉండి సహక కార్యక్రమంలో ప్రత్యక్షముగా పాల్గొంటామని మూడురోజులపాటు చేయనున్నామని తెలిపారు. గుంటూరు జిల్లా తెలుగుయువత ఆధ్వర్యంలో 3000 ప్యాకెట్ల భోజనాలు మంచినీరు ఈ రోజు తరలిస్తున్నామన్నారు. యువత విద్యార్థులు పెద్ద సంఖ్యలో తథితరు లు పాల్గున్నారు.



## విజయవాడ సహాయక చర్యల్లో వినుకొండ కమిషనర్



**వినుకొండ, మేజర్ న్యూస్ :** విజయవాడలో మన వినుకొండ మున్సిపల్ కమిషనర్ ఎం సుభాష్ చంద్రబోస్ సహాయ చర్యలో పాల్గొన్నారు. నూతనంగా విచ్చేసిన మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ వినుకొండలో తుఫాను కారణంగా పలు ప్రాంతాలు పర్యటించి సహాయక చర్యలు చేపట్టి పట్టణ శివారు కాలనీలో పర్యటించి పేద కుటుంబాలకు భరోసా కల్పించి ఆదుకున్న సుభాష్ చంద్రబోస్ కు , విజయవాడ వరద విపత్త పై ప్రభుత్వ ఆదేశాల మేరకు తమ సిబ్బందితో హుటాహుటిన విజయవాడ వెళ్లి కృష్ణలంక తదితర ముంపుకు గురైన పలు ప్రాంతాలలో సహాయక చర్యలు చేపడుతున్న సుభాష్ చంద్రబోస్ ను పలువురు అభినందిస్తున్నారు. వీరు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ లో విధులు నిర్వహిస్తూ వినుకొండ బదిలీపై వచ్చారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ లో సుభాష్ చంద్రబోస్ విధులు నిర్వహించిన అనుభవం ఉన్న కారణంగా సుభాష్ చంద్రబోస్ ను విజయవాడ వరద విపత్తుపై విజయవాడకు పిలిపించారు. జనసేన గుర్తించి సహాజరిలో పాల్గొనేందుకు తనకు అవకాశం కల్పించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే ప్రవీణ్



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** అమరావతి మండలంలోని మునగోడు, మల్లాది, దిడుగు గ్రామాల్లో క్రోసూరు మండలంలోని బయ్యవరం, ఊటుకూరు గ్రామాల్లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో బుధవారం ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పర్యటించారు. ఈ సందర్భంగా వరదలతో ఇబ్బంది పడుతున్న బాధితులకు నిత్యావసర సరుకులను అందజేశారు. వరద నీటిలో మునిగిపోయిన ముంపు ప్రాంతాలను, పంటపొలాలను పరిశీలించారు. వరదలతో దెబ్బతిన్న ఇళ్లు,పంట పొలాల నష్టం పై అధికారులకు అంచనా వేయాలని సూచించారు. వరదల్లో నష్టపోయిన ప్రతి ఇంటికి సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వరదల కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని హామి ఇచ్చారు.రానున్న రోజుల్లో భారీ వర్షాల సూచనలతో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లోని పారిశుధ్య సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు.అంటు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశించారు. వరద బాధితులకు అన్నీ విధాల సహకారాన్ని అందించేందుకు నిరంతరం అందుబాటులో ఉంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిబంధనల మేరకే విగ్రహాల ఏర్పాటు : సీఐ ప్రభాకర్



**వినుకొండ, మేజర్ న్యూస్ :** ఈనెల 7 వ తేది వినాయక చవితి పండుగ పర్వదినం పురస్కరించుకొని వినుకొండ మండల ప్రజలందరూ కూడా వినాయక విగ్రహములు ఏర్పాటు విషయంలో ముందస్తు పోలీస్ వారి అనుమతులు తీసుకోవాలని, పోలీస్ వారి అనుమతుల మేరకే మండపాలు ఏర్పాటు చేసుకోవాలి అని వినుకొండ రూరల్ ఎస్.హెచ్.ఓ.(సి ఐ)బి. ప్రభాకర్ రావు తెలియజేశారు. స్థానిక అయినవోలు పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించి వారు మాట్లాడుతూ పర్మిషన్ లేకుండా ఎటువంటి విగ్రహాలు పెట్టరాదు అని, విగ్రములు నిమజ్జనం ప్రదేశం, విగ్రహము ఎత్తు, విగ్రహం నిమజ్జనమునకు వెళ్ళు మార్గము ముందుగానే పోలీస్ వారికి తెలియజేయవలెను. మరియు మండపాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి మండపాల్లో ఇద్దరు సభ్యులు రాత్రిపూట అక్కడే ఉండాలని, వినాయక పండగ విషయంలో ఎటువంటి గొడవలు లేకుండా శాంతి యుతమైన వావరణంలో పండుగ జరుపుకోవాలి అని, అలా కాకుండా గొడవలు, అల్లర్లకు పాల్పడిన యడల అట్టి వారిపై పోలీస్ వారు చట్టపరంగా చర్యలు తిసుకోనగలరు అని తెలిపినారు.

# వరదల్ని రాజకీయాలకు వాడుకోవడం రాక్షసత్వానికి పరాకాష్ఠ

**వినుకొండ, మేజర్ న్యూస్ :** వరదలు వంటి విపత్తుల్లో ప్రజలను సాధ్యమైనంత మేర ఆదుకోవాల్సింది పోయి వాటిని కూడా రాజకీయాలకు వాడుకోవడం వైకాపా, జగన్ రెడ్డి రాక్షసత్వానికి పరాకాష్ట అని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. పీకల్లోతు నీళ్లలో మునిగి ఉన్న ప్రజలకు ఈ సమయంలో కావాల్సింది ఆహారం, ఔషధాలు, తక్షణ సాయం అని మరిచిపోయి పనికి మాలిన మాటలు మాట్లాడితే ఎలా ప్రశ్నించారాయన. వారి అడ్డగోలు అబద్ధాలు, తప్పుడు ప్రచారాలను ప్రజలు ఛీ కొట్టి తిరస్కరించినా ఇంకా అదే రీతిలో ప్రజల్ని మోసగించవచ్చని అనుకుంటే పొరపాటే అని చురకలు వేశారు. కష్టం వచ్చిన 5రోజుల తర్వాత విధి లేని పరిస్థితుల్లో విమర్శలకు జడిసి లండన్ పర్యటన రద్దు చేసుకున్నా మాజీ సీఎం జగన్ రెడ్డి బుద్ధి మాత్రం మారినట్లు కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. ఈ మేరకు బుధవారం పత్రికా ప్రకటన విడుదల చేసిన ఎమ్మెల్యే జీవీ అసలు బుడమేరును చంపి విజయవాడను ముంచిందే జగన్‌రెడ్డి అన్నారు. అలాంటివ్యక్తి చేసిన తప్పులు ఒప్పుకోకపోగా ప్రభుత్వంపై బురదరాజకీయం చేయడం ఆ పార్టీ దివాళకోరుతనానికి నిదర్శనమన్నారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని కేవలం ఆక్రమణ లు, అరాచకాలకే వాడిన అతడొక్కడు చేసిన తప్పులతోనే ఇనాళ లక్షలమంది ఇబ్బందుల్లో పడ్డా రని గుర్తించాలన్నారు

ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు



రెడ్డి బుడమేరు బాగు కోసం ఏం చేశారు? వాగులు, వంకల్లో పూడికతీతలు, ఆక్రమణల తొలగింపులపై సరైన చర్యలు ఎందుకు తీసుకోలేదు? అని చెప్పే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు . ఇదే సమయంలో బాధితులకు సాయం అందలేదని జగన్ అనడం తప్పు, అన్నివిధాల ప్రభుత్వం ఆదుకుందని ప్రజలే చెబుతున్నా సిగ్గులేకపోతే ఎలా అని మండి పడ్డారు ఎమ్మెల్యే జీవీ. జరుగుతున్న పరిణా మాలు చూస్తే ప్రకాశం బ్యారేజీ గేట్ల విషయంలో కూడా వైకాపా కుట్రలు దాగి ఉన్నాయనే అనుమానాలు వస్తున్నాయన్నారు. ఒకవేళ అవే గనక నిజమైతే బాధ్యులైన వారిని ఆ దేవుడు కూడా కాపాడలేదని హెచ్చరించారు. సాధారణంగా ఇలాంటి పరిస్థితుల్లో ఏ రాజకీయ పార్టీ అయినా వరద బాధితులకు సాయం చేయడంలో ఉండాలి గానీ వైకాపా వాళ్లు చంద్రబాబు ఇల్లు, అమరావతిపై కుట్రలు చేయడంలో మునిగిపోవడం బట్టే వాళ్ల నిజస్వరూపాల్ని అంతా గమనిస్తున్నారన్నారు. అయిన వాళ్లను చంపడం, అమాయకులను ముంచడం జగన్‌కు అలవాటైన పని అని, అంతా అలానే ఉంటారని అనుకుంటే ఎలా అన్నారు జీవీ. 20ఏళ్ల క్రితం ఇదే బుడమేరు పొంగినప్పుడు కూడా విజయవాడ లో మోకాల్లోతే నీరు వచ్చిందని... కానీ ఇప్పుడు నగరం మొత్తం మునిగిపోవడానికి వైకాపా నేత లు చేసిన ఆక్రమణలే కారణమనీ స్పష్టం చేశారు. అందుకే జగన్ లాంటి వ్యక్తి రాజకీయాల్లో ఉండడం ఆంధ్రప్రదేశ్ చేసుకున్న ఖర్మ అని ప్రతిఒక్కరు తిట్టుకుంటున్నారన్నారు ఒకప్పుడు ఇదే జగన్ రెడ్డి ఇసుక మాఫియా కారణంగానే అన్నమయ్య ఆనకట్ట కొట్టుకుపోయింది, 45మంది ప్రాణాలు పోయాయి, వేలాదిమంది నష్టపోయారనీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాబట్టి ఇకనైనా జగన్ రెడ్డి శవాలపై పేలాలు వేరుకునే చిల్లర మనస్తత్వాన్ని మార్చుకోవాలని, సాక్షి పత్రికలో, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు ఆపితే మేలని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు హితవు పలికారు

## బాధితులకు నాయకులు అధికారులు సాయం చేయాలి : ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ బుధవారం నియోజకవర్గంలో వరద ప్రభావం పై 1500 మంది నాయకులను అప్రమత్తం చేస్తూ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగానియోజకవర్గంలోని ముంపు ప్రాంతాల్లో వరద ప్రభావంతో తలెత్తిన సమస్యలకు అందించాల్సిన సహాయ కార్యక్రమాల పై నాయకులతో మాట్లాడుతూ వరదతో ప్రజలు ఎదుర్కొన్న సమస్యల పై నాయకులు ఎప్పటికప్పుడు ఆరా తీసి సహాయ కార్యక్రమాలకు అధికారులను పురమాయించాలన్నారు. గత మూడు రోజులుగా వచ్చిన వరదలతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడ్డారని, విపత్తులను ఎదుర్కునేలా నాయకులు, అధికారులు సకాలంలో స్పందించి సహాయక చర్యలు చేపట్టడం అభినంధనీయం అన్నారు.రానున్న రెండు రోజుల్లో కూడా భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో దీనికి అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టేలా



కార్యాచరణ సిద్ధం చేసుకోవాలన్నారు. రానున్న రోజుల్లో వచ్చే భారీ వర్షాల పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద నీటి ప్రభావంతో అనారోగ్య సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. ప్రతి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని ఇప్పటికే అధికారులను ఆదేశించామన్నారు. వైద్య సిబ్బంది అన్నీ వైద్య పరీక్షలు చేయడంతో పాటు అవసరమైన మందులను అందించేలా చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాల వార్తల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ స్పందించి సహాయక కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా సంప్రదించేదుకు డయల్ యువర్ ఎమ్మెల్యే నంబర్లను ప్రజలకు చేరువ చేయాలని తెలిపారు.మూడు రోజుల నుండి డయల్ యువర్ ఎమ్మెల్యే నంబర్లకు ప్రజలు వివరించిన సమస్యలకు సకాలంలో స్పందించి పూర్తి స్థాయిలో పరిష్కరించామని తెలిపారు. వరద తో వచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించడంతో నియోజకవర్గ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.గ్రామాల్లోని పారిశుధ్య సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించి రోగాలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# హెచ్.ఐ.వి/ఎయిడ్స్‌పై అవగాహన

**వినుకొండ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆదేశముల మేరకు పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ, హాండ్స్ అఫ్ కంపాషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో "మీకు తెలుసా?" హెచ్.ఐ.వి/ఎయిడ్స్ అనే అవగాహన కార్యక్రమం స్థానిక ఒకటవ వార్డు బాలికల హై స్కూల్ నందు నందు జరిగింది. ఆంద్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి రెండు నెలల ఐఇసి ప్రోగ్రాం గురించి వివరించటం జరిగింది. అవగాహన కార్యక్రమంలో ఐ. సి.టి.సి. కౌన్సిలర్ కే. సురేష్ మాట్లాడుతూ గర్భిణి స్త్రీలకు అందించే ఆరోగ్య సేవల గురించి తెలియజేసారు. హెచ్.ఐ.వి ఉన్న తల్లినుండి బిడ్డకు హెచ్.ఐ.వి




రాకుండా, హెచ్.ఐ.వి / ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ప్రసవానంతరం కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాలపీకలు, సీసాలు శుభ్రముగా ఉంచుకోవటం, చేతులు శుభ్రపరుచుకోవటం, పోతపాలలో నీటి శాతం పెరిగితే విరోచనాలు, స్వాసకోస వ్యాధులు, పోషకాహార లోపాలు వస్తాయి, అవి రాకుండా చూసుకోవాలని తెలియజేసారు. హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో అందరూ కలసి జీవించాలి అని మాట్లడారు. గర్భిణిస్త్రీలు హెచ్.ఐ.వి పరీక్షా తప్పనిసరిగా చేయించుకోవాలని, సిఫిలిస్ పరీక్షా కూడా చాల ముఖ్యమని తెలియజేసారు. ఆషా వర్కర్లు గర్భిణి స్త్రీలకు తప్పనిసరిగా ఈ పరీక్షలు చేయించాలని తెలియజేసారు.. హెచ్.ఐ.వి వచ్చిన తరువాత మందులు వాడుతూ జీవిత కాలాన్ని ఎలా పెంచుకోవాలో తెలియజేసారు,. రిస్క్ జనాభా , ఎఆర్టి మందులు, అపోహాలు గురించి తెలియజేసారు. హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017, టోల్ ఫ్రీ నెంబర్ 1097 గురించి,. మీకు తెలిసిన విషయాలు ఇతరులకు చెప్పటం ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ పై అపోహాలు మరియు అనుమానాలు నిర్మూలించవచ్చునని చెప్పటం జరిగింది. అనంతరం విద్యార్థినిలచే ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, హాండ్స్ అఫ్ కంపాషన్ సిబ్బంది ఓ ఆర్ డబ్ల్యు ఎస్ కే. ఆషా, వై. విజయ ,గంగిరాజు, రిబ్క, జక్రయ్య ఎస్.కే.రేహమత పాల్గొన్నారు.

# కష్టకాలంలో ప్రజలకు కావాల్సింది సాయం.. రాజకీయం కాదు

## జెండా ఊపి ఆహార పదార్థాల వాహనాన్ని ప్రారంభించిన ప్రత్తిపాటి



చిలకలూరిపేట మేజర్ న్యూస్ : వరద విలయంలో చిక్కుకున్న కష్టకాలంలో విజయవాడ ప్రజలకు కావాల్సింది సాయం తప్ప రాజకీయం కాదని బుధవారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. విపత్తు సంభవించిన క్షణం నుంచి పగలురాత్రి ప్రజల సేవలోనే ఉన్న ప్రభుత్వానికి చేతనైనా సాయం చేయాల్సింది పోయి... రాద్ధాంతం చేయాలని చూస్తున్నవాళ్లు ఇకనైనా బుద్ధి మార్చుకుంటే మేలని ఆయన హితవు పలికారు. విజయవాడ వరద బాధితులకు చిలకలూరిపేట నుంచి ఆహార పదార్థాలు, మంచినీళ్ల సరఫరా కొనసాగుతోంది. బుధవారం క్రెస్‌క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో ఆహార పొట్లాలు, నీళ్ల సీసాలను ప్రత్యేక వాహనంలో విజయవాడకు తరలించారు. ఈ వాహనాన్ని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు తలోచెయ్యి వేయాలని సూచిం చారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు బాధితులను ఆదుకోవడం కనీస బాధ్యతన్నారు. వరద బాధితులను ఆదుకు నేందుకు క్రెస్‌క్లబ్ సభ్యులు స్పందించి ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఇదే సమయంలో నీటి మునిగిన పంట లను పూర్తిస్థాయి నష్టంగా పరిగణనలోకి తీసుకుంటామని వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్య దర్శి ప్రకటించడం రైతులకు ఎంతో ఊరటనిచ్చే మంచి విషయమన్నారు. ఈ నిర్ణయం ద్వారా రైతులకు పూర్తిస్థాయి పరిహారం అందే అవకాశం ఉంటుందని, సొంత కోల్పోయిన అన్నదాత లకు కొండంత అండ అవుతుందని సంతోషం వ్యక్తం చేశారు.

## విజయవాడ వరద సహాయక కార్యక్రమంలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



కారంపూడి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు విజయవాడ వరద బాధిత సహాయ కార్యక్రమంలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి రెండవ రోజు బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి. బ్రహ్మానందరెడ్డి బాధిత ప్రాంతంలో వర్షపు నీటిలో నడుచుకుంటూ వెళ్లి స్వయంగా బాధితులను కలుసుకొని వారికి అవసరమైన ఆహార పొట్లాలు, పాలు, మంచి నీరు, బిస్కెట్ ప్యాకెట్లను వరద బాధితులకు అందించారు. బాధితులకు మనోధైర్యాన్ని కల్పిస్తూ బాధితుల యోగక్షేమాలు తెలుసు కుంటూ ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని తెలియజేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా వరద బాధిత ప్రజలు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి. బ్రహ్మానందరెడ్డికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ యువనాయకులు జూలకంటి. అక్కిరెడ్డి పాల్గొన్నారు.

## ముందస్తు అనుమతులు తప్పనిసరి : సిఐ శోభన్ బాబు



వినుకొండ మేజర్ న్యూస్: ముందుగా వినుకొండ ప్రజలందరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన వినుకొండ పట్టణ సీఐ శోభన్ బాబు మాట్లాడుతూ ఈనెల7వ తేది వినాయక చవితి పండుగ పర్వదినం పురస్కరించుకొని వినుకొండ మండల ప్రజలందరూ వినాయక విగ్రహములు ఏర్పాటు విషయంలో ముందస్తు పోలీస్ వారి అనుమతులు తీసుకోవాలని అన్నారు, పోలీస్ వారి అనుమతుల మేరకే మండపాలు ఏర్పాటు చేసుకోవాలి అని, పర్మిషన్ లేకుండా ఎటువంటి విగ్రహాలు పెట్టరాదు అని, విగ్రములు నిమజ్జనం ప్రదేశం, విగ్రహము ఎత్తు, విగ్రహం నిమజ్జనమునకు వెళ్ళు మార్గము ముందుగానే పోలీస్ వారికి తెలియజేయవలెను. వినాయక పండగ విషయంలో ఎటువంటి గొడవలు లేకుండా శాంతి యుతమైన వాతావరణంలో పండుగ జరుపుకోవాలి అని, అలా కాకుండా గొడవలు, అల్లర్లకు పాల్పడిన యడల అట్టి వారిపై పోలీస్ వారు చట్టపరం అయిన చర్యలు తీసుకోనగలరు అని వినుకొండ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ అయిన యు.శోభన్ బాబు తెలిపినారు.

## రికార్డులు పరిశీలిస్తున్న ఎంఈఓ సత్యనారాయణ



పెదకూరపాడు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పాడిబండ్ల ఆర్ సిమ్ హైస్కూల్లో, బుధవారం మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ పాఠశాలలో పరీక్షల నిర్వహణను , విద్యార్థులు ఎలా రాస్తున్నారో పరిశీలించి అనంతరం స్కూల్కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యను విద్యార్థిని విద్యార్థులకు బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ముఖ్యంగా పోషకలతో కూడిన ఆహారాన్ని విద్యార్థిని విద్యార్థులకు అందించాలని సూచనలు సలహాలు ఇచ్చారు .ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ విజయ్ కుమారి ఉపాధ్యాయుడు కాసు నాగభూషణ్ రెడ్డి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పౌష్టికాహార వారోత్సవాలు



వినుకొండ మేజర్ న్యూస్ : ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ ఎం అనురాధ ఆధ్వర్యంలో మండల కేంద్రం లోని కొత్తపేట 1 సచివాలయం అంగన్ వాడి సెంటర్లో పౌష్టిక ఆహారం మహోత్సవాలు కార్యక్రమం వైభవంగా జరిగింది .కార్యక్రమం ఈనెల ఒకటో తారీకు నుండి ఇదే నెల 30 తారీకు వరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని అన్ని అంగనవాడి సెంటర్ నందు వారోత్సవాలు నిర్వహిస్తున్నామని ముఖ్య అతిథులుగా సిడిపిఓ అనురాధ పాల్గొనగా సూపర్వైజర్ కే శ్రీలతలు మాట్లాడుతూ పౌష్టికాహారంలోని పోషక విలువలు గురించి వివరించారు నేటి మహిళలు తల్లులు మునగాకు గోంగూర మొదలగు ఆకుకూరలు లో ఉన్నటువంటి పోషక విలువలు గురించి వివరించారు అలానే చిరుధాన్యాలు పాలు గుడ్లు ప్రభుత్వం అందజేసే బాలామృతంతో వంటలు ఎలా చేసుకోవాలో వివరించారు అనంతరం గ్రామంలో వీధుల నందు వారోత్సవాల ర్యాలీ నిర్వహించారు అంగన్వాడీ కార్యకర్తలు చేసిన వంటకాలు అందరికీ పంచిపెట్టి వంట ఎలా చేసుకోవాలో వివరించారు తల్లులకు అనీమియా గురించి వివరించారు . కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పి ఉమా శంకరి వి అరుణ బి నిర్మలా బి జ్యోతి బి నాగమణి కే సునీత తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు అండగా భవాని మహిళా మండలి



పెదకాకాని మేజర్ న్యూస్: వరద బాధితులకు అండగా పెదకాకాని భవాని మహిళా మండలి నిలబడింది విపత్కర పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు తమ ఉదారతను చాటుకోవాలని చాటి చెప్పింది ఇటీవల కురిసిన భారీ వర్షాలతో సర్వం కోల్పోయి ప్రభుత్వం కల్పించిన పునరావాసంలో ఉన్న వరద బాధితులకు అల్పాహారం అందించి వారికి కావాల్సిన వసతులను ఏర్పాటు చేసింది ఈ సందర్భంగా భవాని మహిళా మండలి చైర్మన్ పాములపాటి పద్మావతి మాట్లాడుతూ కనివిని ఎరుగని రీతిలో కురిసిన భారీ వర్షాలకు నిరాశ్రయులుగా మారిన వరద బాధితులకు సహాయం చేయడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు భవాని మహిళా మండలి ట్రెజరర్ కే విజయలక్ష్మి మాట్లాడుతూ బాధితులకు భవిష్యత్తులో భవాని మహిళా మండలి అండగా నిలబడుతుందని వారికి కావాల్సిన కనీస వసతుల కోసం కృషి చేస్తుందని అన్నారు.

## క్రోసూరు మండల నూతన ఎస్సైగా నాగేంద్ర రావు




క్రోసూరు, మేజర్ న్యూస్ : క్రోసూరు మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా కె నాగేంద్ర రావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. 2015 బ్యాచ్ కు చెందిన కె నాగేంద్ర రావు గతంలో అమరావతి, నకిరేకల్లు మండలంలో విధులు నిర్వహించానని తెలిపారు. అదేవిధంగా నరసరావుపేట ట్రాఫిక్ ఎస్సై గా కూడా పని చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ క్రోసూరు మండలంలో లో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని చెప్పారు. ప్రజలు, రాజకీయ నాయకులు, ప్రజా, యువజన, కుల, సంఘాల నాయకుల సహకారంతో మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ఎస్సై అన్నారు. మండలంలో నేరాలను అదుపులో ఉంచడానికి, తన వంతు కృషి చేస్తానని . ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని. యువకులు చెడు వ్యాసనాలను దూరంగా ఉండాలని ఎస్ఐ సూచించారు. యువకులు మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. ట్రిపుల్ రైడింగ్ చేస్తే చర్యలు తప్పవన్నారు. మైనర్లు వాహనాలు నడపరాదని అన్నారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడపరాదని తెలిపారు. వాహన దారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, లైసెన్సు కలిగి ఉండాలని అన్నారు. అసాంఘిక కార్యక్రమా లు, జూదం, అక్రమ మద్యం, ట్రాఫిక్ సమస్య తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ షఫీ నాగార్జున సాగర్ పోలీసుస్టేష నకు బదిలీపై వెళ్ళారు.

# పెద్దవరం గ్రామంలో పోషకాహార మాసోత్సవాలు





నూజెండ్ల మేజర్ న్యూస్ : మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నూజెండ్ల మండలం చింతల చెరువు సెక్టార్లోని అయినవోలు సచివాలయం పరిధిలోపెద్దవరం గ్రామంలో పోషకాహార మాసో ఉత్సవాలు భాగంగా బుధవారం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ వినుకొండ ఎం. అనురాధ ఆధ్వర్యంలో పోషకాహార మాస ఉత్సవాల ఈ ర్యాలీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ ప్రెసిడెంట్ డి.రత్నమ్మ స్కూల్ హెచ్ఎం నాగేశ్వరరావు పాల్గొని అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో పోషక ఆహార గురించి గర్భవతులకు బాలింతలకు పిల్లల తల్లులకు వంటలు అవగాహన ద్వారా చేసి చూపించి వివరించడం జరిగింది. ర్యాలీ లో అమ్మ పేరుతో మొక్క నాటి అలాగే గర్భవతులు బాలింతల గృహాల సందర్శన చేసి పోషకాహార విలువల గురించి వివరించడం జరిగింది. మంచి ఎదుగుదలకు సమతుల్య ఆహారం చాలా ముఖ్యమని ర్యాలీ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి అయినవోలు సచివాలయం అంగన్వాడీ కార్యకర్తలు డి.బీబులు,ఎం.మేరమ్మ, డి.లక్ష్మీ ప్రియా, జై. తిరుపతమ్మ, బి. అంజమ్మ, ఎం.ఆదిలక్ష్మి, పి.రమాదేవి, పి. వెంకమ్మ వర్కర్స్ డి.వెంకటరత్నం, డి. సంధ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ



**నూజెండ్ల, మేజర్ న్యూస్ :** మండలంలోని రవ్వవరం గ్రామంలో పోషకాహార మాసో ఉత్సవాలు భాగంగా బుధవారం ఐసిడిఎస్ ప్రాజెక్టు వినుకొండ సిడిపిఓ ఎం.అనురాధ ఆధ్వర్యంలో పోషకాహార మాస ఉత్సవాల ర్యాలీ కార్యక్రమానికి నూజెండ్ల సెక్టర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ విన్యాసమ్మ స్కూల్ హెచ్ఎం గల్లా కృష్ణారావు పాల్గొని కార్యక్రమంలో పోషక ఆహార విలువలు గురించి గర్భవతులకు బాలింతలకు అవగాహన కల్పించారు. అనంతరం పిల్లల తల్లులకు వంటలు చేసి చూపించి వివరించడం జరిగింది. ర్యాలీలో అమ్మ పేరుతో మొక్క నాటి అలాగే గర్భవతులు బాలింతల గృహాల సందర్శన చేసి పోషకాహార విలువల గురించి వివరించారు. మంచి ఎదుగుదలకు సమతుల్య ఆహారం చాలా ముఖ్యమని ర్యాలీ ద్వారా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమానికి రవ్వవరం సచివాలయం సిహెచ్ఓ తిరుపతమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు ఎ.లక్ష్మీరాజ్యం, నాగవల్లి, లలిత కుమారి,సుబ్బమాంబ రాజ్యలక్ష్మి, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బంది లేకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలి: ఎస్సై బాలకృష్ణ



**బొల్లాపల్లి మేజర్ న్యూస్ :** ఈనెల 7 వ తేదిన వినాయక చవితి సందర్భముగా బొల్లాపల్లి మండలము లోని అన్ని గ్రామాల ప్రజలు విగ్రహాల ఏర్పాటుకు పోలీసు వారి అనుమతి తప్పనిసరి అని బండ్లమోటు ఎస్ హెచ్ ఓ బాలకృష్ణ తెలిపారు.మీరు మీ గ్రామ పరిధిలో వినాయక స్వామి విగ్రహ మండపములు పెట్టదలిచిన ఎడల పోలీస్ వారి నుండి అనుమతి నీ నిబంధనల ప్రకారం తీసుకోవాలని ,మీరు ఏర్పాటు చేయు విగ్రహ మండపములు ఇతరులకు ఇబ్బంది లేకుండా, రోడ్లపై కాకుండా, ట్రాఫిక్ మరియు ఇతరులు వెళ్లి వచ్చు దారులలో కాకుండా ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. పర్మిషన్ తీసుకును వారు ముందుగా అప్లై చేసుకుని తదుపరి పోలీస్ స్టేషన్ నందు హాజరు అయ్యి అనుమతి తీసుకొనవాలని ఆయన కోరారు. విగ్రహము పెట్టు తేది, నిమజ్జనం చేయు తేది, సమయము, ప్రదేశము, మరియు నిమజ్జనం చేయుటకు తీసుకుని వెళ్ళు వాహనము వివరములు, దానిని నడుపు డ్రైవర్ వివరములు మొదలగు విషయములు తెలియజేయవలెనని, పోలీస్ వారు తెలుపు కండిషన్స్ ను పాటించవలెనని ఆయన తెలిపారు. పై అనుమతులు అన్నియు తీసుకుని, మండపముల విగ్రహాల వద్ద, ఊరేగింపు, నిమజ్జనం జరుగు ప్రదేశములలో కమిటీ మెంబెర్స్ పూర్తి భాధ్యత వహించవలసి ఉంటుంది అన్నారు.

## వరద బాధితులకు పెద్దకూరపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది విరాళం



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం పెద్దకూరపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది మరియు గ్రామ సర్పంచ్ గుడిపూడి రాజు సహకారంతో విజయవాడ వరద బాధితులకు నిత్యవసర సరుకులను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా 210 మంచినీటి బాటిల్స్ బాక్సులు, 6 బిస్కెట్ ప్యాకెట్స్ బాక్సులు, 17 పెద్ద కొవ్వొత్తులు బాక్సులు, 11 బ్యాగుల అగ్గిపెట్టెలను పెదకూరపాడు సర్పంచ్ గుడిపూడి రాజు మరియు మండల పరిష త్ కార్యాలయ సిబ్బంది సహకారంతో నరసరావుపేట కలెక్టర్ కార్యాలయానికి పంపించారు. అక్కడినుండి విజయవాడ వరద బాధితులకు పంపిణీ చేయబడతాయని తెలిపారు. ప్రత్యేక అధికారి జి ధనలక్ష్మి ఎంపీడీవో నరసింహారావులు మాట్లాడుతూ మండల ప్రజలు వరద బాధితుల సహాయార్థం నిత్యవసర సరుకులను తమకు తోచిన రీతిలో విరాళంగా అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జి .ధనలక్ష్మి, ఎంపీడీవో నరసింహారావు, పెదకూరపాడు సర్పంచ్ గుడిపూడి రాజు, మండల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల విక్రయాలు సక్రమంగా నమోదు చేయాలి : వ్యవసాయాధికారి మురళి





**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** పెదమక్కెన గ్రామంలోనీ ఎరువుల, పురుగు మందుల దుకాణాన్ని జిల్లా వ్యవసాయ అధికారి వారు ఐ మురళీ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలో మాట్లాడుతూ డీలర్లు రైతునకు ఎరువుల అమ్మకాలు జరిపేటపుడు తప్పని సరిగా బిల్లు పై రైతు యొక్క ఫోన్ నంబర్, వారి పూర్తి వివరాలు నమోదు చేయాలని సూచించారు. డీలర్లు ప్రతి రోజు స్టాకు డిస్ప్లే బోర్డు నందు ఎరువుల నిల్వలు అప్డేట్ చేయాలని సూచించారు. అమ్మకాలు జరిపిన ఎరువులను ఈ పోస్ మెషిన్ నందు కూడా ప్రతి రోజు అప్డేట్ చేయాలని సూచించారు. ఎరువుల భౌతిక నిల్వలు మరియు ఈ పోస్ మెషీన్ ఆన్లైన్ లో నిల్వలు ప్రతి రోజూ సరి పోల్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి సబ్ డివిజన్ ఇంచార్జీ సహాయ వ్యవసాయ సంచాలకులు యస్ శ్రీధర్ , పాల్గొన్నారు.

**నందిగామలో పంటల పరిశీలన.**

మండలంలోని నందిగామ గ్రామంలో అధిక వర్షాలకు గురైన పంట పొలాలను పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి ఐ మురళీ సందర్శించటం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పొలంలో నిల్వ ఉన్న నీటిని బయటకు పంపించి 13- 0- 45 :10 గ్రాములు లేదా 19-19-19: 10 గ్రాములు లేదా యూరియా 20 గ్రాములు మరియు 10 గ్రాముల మెగ్నీషియం సల్ఫేట్ ను లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని తెలియజేశారు. 90 రోజుల వయసు ఉన్న పొలంలో బూస్టర్ డోస్ గా 30 కిలోల యూరియా మరియు 10 కిలోల పొటాష్ ఒక ఎకరాకు వేసుకోవాలి అని తెలియజేశారు. బోరాక్స్ 1.5 గ్రాములు లీటర్ నీటి కలిపి పిచికారి చేయాలి. ఆకుమచ్చ, బ్యాక్టీరియా తెగుళ్ల ఆశించే అవకాశం ఉంది కనుక కాపర్ ఆక్సీ క్లోరైడ్ 30 గ్రాములు మరియు ప్లాంటోమైసిన్ ఒక గ్రాము పది లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో సత్తెనపల్లి సబ్ డివిజన్ ఇంచార్జీ సహాయ వ్యవసాయ సంచాలకులు యస్ శ్రీధర్, గ్రామ వ్యవసాయ సహాయకులు జి గోపీ కృష్ణ, షేక్ మౌలాలి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వినాయకచవితి మండపాలకు అనుమతి తప్పని సరి..



**పిడుగురాళ్ళ, మేజర్ న్యూస్:** పిడుగురాళ్ల మండల మరియు రూరల్ ప్రాంతాల్లో వినాయకుని మండపమునకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్రావు ప్రకటనలో తెలియజేశారు. అదే విధంగా వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక మండపం ఏర్పాటు చేయు ప్రజల కోసం ప్రత్యేకంగా ఒక సింగిల్ విండో క్లియరెన్స్ విధానం తీసుకొచ్చింది. ఇంతకుముందు వినాయక మండపం ఏర్పాటు కోసం ప్రజలు అగ్నిమాపక శాఖ, పురపాలక శాఖ, విద్యుత్ శాఖ, మరియు పోలీస్ శాఖలు, నుంచి నిరభ్యంతర ఎన్ఓసి పత్రం తీసుకోవలసి ఉండేది. దీనికోసం ప్రజలు ఆయా శాఖల చుట్టూ తిరగవలసి వచ్చేది. ప్రజల వెసులుబాటు కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సింగిల్ విండో క్లియరెన్స్ విధానం రూపొందించింది. ఇందులో భాగంగా ప్రజలు (799 5095 800 ) మొబైల్ నెంబర్ కు వాట్సప్ ద్వారా (హాయ్) అని సందేశం పంపిస్తే చాలు నిరభ్యంతర పత్రం కోసం అనుసరించవలసిన ప్రక్రియ మొత్తం వాట్సాప్ ద్వారా ప్రజల యొక్క మొబైల్ ఫోన్ కు వస్తుంది. ఆ తర్వాత ప్రజలు వెబ్ సైట్ నందు గణేష్ మండపం ఏర్పాటు చేయదలచిన కమిటీ సభ్యుల వివరాలు మండపం ఏర్పాటు చేయు ప్రదేశం ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది విగ్రహ ఎత్తు, మండపం ఎత్తు , విగ్రహ ప్రతిష్ట ఏ రోజు జరుగుతుంది, నిమజ్జనం ఎక్కడ, ఏ సమయంలో చేస్తారు, ఏ వాహనం ద్వారా నిమజ్జనం చేస్తారు, అనే వివరాలను నమోదు చేసి దర్ఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ కి వెళ్తుంది ఎస్ హెచ్ ఓ ఆధ్వర్యంలో అగ్నిమాపక శాఖ, మరియు విద్యుత్ శాఖ , సిబ్బంది ఒక బృందంగా ఏర్పడి మండపం ఏర్పాటు చేయు ప్రదేశం సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి సానుకూలంగా ఉంటే క్యూఆర్ కోడ్ తో కూడిన నిరభ్యంతరా పత్రం జారీ చేస్తారు మరియు అనుమతికి అవసరమైన రుసుము వివరాలు తెలియజేస్తారు ప్రజలు వారికి దగ్గరలో ఉన్న మీసేవ కేంద్రం నందు వెబ్సైట్లో అప్లోడ్ చేయవలెను వాటిని పరిశీలించి వెంటనే పత్రమును జారీ చేస్తారు. ఈ నిరభ్యంతర పత్రాన్ని ప్రింట్ తీసి గణేష్ మండపంలో ఉంచవలెను పోలీసు వారు సందర్శన సమయంలో క్యూఆర్ కోడ్ ని స్కాన్ చేసి తనిఖీ చేస్తారు.

## వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి: ఎస్సై బాలు నాయక్



పెదకూరపాడు, మేజర్ న్యూస్ : వినాయక చవితి పండుగ సందర్భంగా మండలంలో వినాయక విగ్రహ మండపం ఏర్పాటు చేయుటకు సంబంధిత శాఖల అనుమతులు సరళతరం చేస్తూ ప్రభుత్వం సింగిల్ విండో విధానాన్ని అమలులోకి తీసుకొచ్చిందని పెద్దకూరపాడు ఎస్సై బాలు నాయక్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వినాయక విగ్రహాల మండపాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు సంబంధిత శాఖల యొక్క పర్మిషన్ కోసం కమిటీ సభ్యుల వివరాలు, విగ్రహాన్ని ఏర్పాటు చేసే ప్రదేశం, మండపం ఎత్తు, ఏర్పాటు చేసే తేదీ, నిమజ్జన తేదీ, ఎక్కడ ,ఏ సమయంలో, ఏ వాహనంలో తరలిస్తారో వంటి తదితర వివరాలను వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తుదారుని ఫోన్ నెంబర్ ఎంటర్ చేసి తద్వారా నిరభ్యంతర పత్రం పొందవచ్చు అన్నారు. పర్యావరణ పరిరక్షణ నిమిత్తం మట్టి విగ్రహాలనే ఉపయోగించాలన్నారు. . ఫ్లెక్సీలకు అనుమతులు లేవన్నారు.వినాయక మండపం వద్ద సీసీ కెమెరాలు తప్పకుండ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఇద్దరు కమిటీ సభ్యులు మండపం వద్ద రాత్రిపూట కాపలాగా ఉండాలన్నారు. వినాయక మంటపం ఏర్పాటు చేయు స్థలంలో ఎటువంటి వివాదం ఉండకూడదని, ఒకవేళ సదరు స్థలం ప్రైవేటు వ్యక్తిది అయ్యి ఉంటే స్థల యజమాని అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. వినాయక మంటపం వద్ద సరైన వెలుతురు ఉండి కనీసం 5 లైట్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వినాయక నిమర్జనం వెళ్ళు మార్గంలో కరంటు అడ్డంకులు ఉండకూడదని తెలిపారు. వినాయక నిమర్జన సమయంలో చిన్న పిల్లలను మరియు వృద్ధులను అనుమతించరాదని సూచించారు. డిజే పర్మిషన్ తప్పకుండ తీసుకొని ఉండాలన్నారు. వినాయక నిమర్జనం తేదీని, వెళ్ళే మార్గాన్నిముందు గానేపోలీస్ వారికి తెలియపరచాలన్నారు. బాణసంచా కు అనుమతి లేదని స్పష్టం చేశారు. నిబంధనలను ఉల్లంఘించిన కమిటీ సభ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



**క్రోసూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని అందుకూరు, బాలమర్రు గ్రామాలలో అధిక వర్షాలకు దెబ్బతిన్న పంటలను బుధవారం వ్యవసాయ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి వేణుగోపాల్ మాట్లాడుతూ అధిక వర్షాలకు దెబ్బతిన్న పంటల వివరాలను గ్రామస్థాయి టీం సభ్యులు అయిన రైతు సేవా కేంద్ర సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారి మరియు పంచాయతీ సెక్రటరీ నమోదు చేయనున్నామని తెలిపారు. మండల స్థాయిలో ఈ ప్రక్రియను మండల వ్యవసాయ అధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియు తహసిల్దార్ లు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం 33 శాతం కంటే ఎక్కువ పంట నష్టం జరిగిన పైర్లను పంట నష్ట పరిహార జాబితాలో నమోదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కనుక, రైతులు గ్రామస్థాయి టీం సభ్యులను సంప్రదించి వారి యొక్క పంట నష్టం 33 శాతం కన్నా అధికంగా ఉంటే పేర్లు నమోదు చేయించుకోవాలని, అలాగే, ప్రస్తుతం కురిసిన అధిక వర్షాలకు దెబ్బతిన్న పైర్లలో ఈ క్రింద తెలిపిన రక్షణ చర్యలు చేపట్టవలసి యున్నదన్నారు.

# పంట నష్టం అంచనా జాబితాను పారదర్శకంగా పూర్తి చేయాలి

## జిల్లా వ్యవసాయ అధికారి మురళి



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** పెదకూరపాడు మండలంలోని పాటిబండ్ల గ్రామంలో అధిక వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను ఐ మురళి జిల్లా వ్యవసాయ అధికారి పరిశీలించారు.పంట నష్టం అంచనా జాబితాను పారదర్శకంగా సెప్టెంబర్ 10 లోపు పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశాలిచ్చారు.గ్రామ రైతులకు ప్రస్తుతం ప్రతి పంటలో తీసుకోవలిసిన యాజమాన్య పద్ధతులు గురించి తెలియజేసారు. ప్రతి పొలంలో నిల్వ ఉన్న నీటిని బయటకు పంపించి 13- 0- 45 :10 గ్రాములు లేదా 19- 19-19: 10 గ్రాములు లేదా యూరియా 20 గ్రాములు మరియు 10 గ్రాముల మెగ్నీషియం సల్ఫేట్ ను లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని తెలియజేశారు. 90 రోజుల వయసు ఉన్న పొలంలో బూస్టర్ డోస్ గా 30 కిలోల యూరియా మరియు 10 కిలోల పొటాష్ ఒక ఎకరాకు వేసుకోవాలి అని తెలియజేశారు. బోరాక్స్ 1.5 గ్రాములు లీటర్ నీటి కలిపి పిచికారి చేయాలి. ఆకుమచ్చ, బ్యాక్టీరియా తెగుళ్లు ఆశించే అవకాశం ఉంది కనుక కాపర్ ఆక్సీ క్లోరైడ్ 30 గ్రాములు మరియు ప్లాంటోమైసిన్ ఒక గ్రాము పది లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలని శాస్త్రవేత్తలు తెలియజేశారు. కార్యక్రమంలో యస్ శ్రీధర్ రెడ్డి సహాయ వ్యవసాయ సంచాలకులు, సత్తెనపల్లి, ఐ శాంతి మండల వ్యవసాయ అధికారి, పెదకూరపాడు, వ్యవసాయ విస్తరణ అధికారి యన్ .శేషు బాబు, గ్రామ వ్యవసాయ సహాయకులు టి. మహేష్ మరియు పాటిబండ్ల గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి : సిఐ ప్రభాకర్



**ఈపూరు మేజర్ న్యూస్ :** రాబోయే వినాయక చవితి పండుగ పర్వదినం పురస్కరించుకొని మండలంలో గణేష్ మండపాల ఏర్పాటుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ విండో విధానాన్ని అమలులోకి తీసుకు వచ్చి అనుమతులు సులభతరం చేసిందని రూరల్ సి ఐ బి. ప్రభాకర్ రావు అన్నారు.స్థానిక ఈపూరు పోలీస్ స్టేషన్లో అన్నీ గ్రామాలలో వినాయక మండపాలు ఏర్పాటు చేస్తున్న కమిటీ వారితో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్మిషన్ లేకుండా ఎటువంటి విగ్రహాలు పెట్టరాదని, విగ్రహాలు నిమజ్జన ప్రదేశం, విగ్రహము ఎత్తు, విగ్రహం నిమజ్జనమునకు వెళ్ళు మార్గము ముందుగానే పోలీస్ వారికి తెలియజేయవలె నన్నారు. గొడవలు,అల్లర్లకు పాల్పడిన యెడల అట్టి వారిపై పోలీస్ వారు చట్టపరంగా చర్యలు తిసుకోవటం జరుగుతుంది అని తెలిపినారు.ఈ కార్యక్రమంలో ఎస్సై ఉమామహేశ్వరరావు,స్టేషన్ సిబ్బంది, అన్నీ గ్రామాల వినాయక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడుగా కోటేశ్వరరావు ఎన్నిక



**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నేడు గురుపూజోత్సవం సందర్భంగా జిల్లా స్థాయికు దాచేపల్లి మండలంలోని మాదినపాడు ప్రాథమిక పాఠశాలలో పనిచేయుచున్న చింత క్రింద వెంకట కోటేశ్వరరావు ఎంపికైనట్లు మండల విద్యాశాఖ అధికారి పినాకపాణి తెలిపారు. మంచితనానికి మారుపేరుగా నిలిచిన ఆయనను మండలంలోని ఉపాధ్యాయులు, రాజకీయ నేతలు, ప్రభుత్వ అధికారులు కోటేశ్వర రావుకు అభినందనలు తెలిపారు.

## ఆర్ ఎంపీల ఆధ్వర్యంలో సహాయక చర్యలు



గుంటూరు మెడికల్, మేజర్ న్యూస్ : ఆర్.ఎం.పి అండ్ పి.ఎం.పి కమ్యూనిటీ పారామెడికల్ వెల్ఫేర్ ,గుంటూరు ఆధ్వర్యంలో విజయవాడలోనీ సింగ్ నగర్, సుందరయ్య నగర్ ప్రాంతం లో వరద నీటిలో చిక్కుకున్న కుటుంబాలకు ఉడత భక్తి తో 500 మందికి పులిహోర,బిర్యాని, పెరుగన్నం పాకెట్స్, వాటర్ బాటిల్స్ ను బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు జి .కృష్ణమూర్తి, షేక్ బాబు, ఏం శేష శాయి, జి.శివరామకృష్ణ, తోట నరసింహారావు, కె. రోస్ లీనా,రావెల సలీం, చౌదేశ్వరరావు,మొఘల్ బడేసా, యూ.నరసింహారావుమరియు ఆర్.ఆర్. మూర్తి వృద్ధుల ఆశ్రమం ప్రెసిడెంట్ ఆర్. ప్రసూన దేవి, వైస్ ప్రెసిడెంట్ జి.రామ్మోహన్ రావు, ఆర్ కళ్యాణి తదితరులు ఈ ఆహార పంపిణీ కార్యక్రమంలో పాల్గొని వారి తోడ్పాటు అందించి ఈ కార్యక్రమం విజయవంతం చేశారు.

# వరద బాధితులకు దుస్తులు పంపిణీ



**తుళ్లూరు మేజర్ న్యూస్ :** అమరావతి రాజధాని ఉద్దండ రాయినిపాలెం లంక గ్రామానికి చెందిన వరద బాధితులకు తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ నేతృత్వంలో నేతలు దుస్తులు పంపిణీ చేశారు.బుధవారం టీడీపీ నేతలు నిర్వాసితులకు భోజన సదుపాయాలు కల్పించారు ఈ సందర్భంగా టీడీపీ నేత దళిత సంఘాల నాయకులు పులి చిన్న మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మీకు ఎప్పుడు అండగా,భరోసాగా ఉంటుందిఅని వరద బాధితులకు,వసతి, వస్త్ర, భోజన పంపిణీ చేయడం ఎంతో బాధ కలిగించే అంశం అని అన్నారు తోటివారికి సహాయం చేయడం మహాభాగ్యం గా ఆయన భావించారు అధికార మహిళ ప్రతినిధి శోభా రాణి మరియు తుళ్లూరు మండలం అధ్యక్షులు దనేకుల సుబ్బారావు, గ్రామ తెలుగుదేశం పార్టీ సర్పంచ్ బత్తుల కోటేశ్వరావు తదితరులు హాజరయ్యారు.

# సుభానినీ పరామర్శించిన మర్రి రాజశేఖర్



**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** చిలకలూరిపేట మండలం మద్దిరాల గ్రామానికి చెందిన జనతా బజార్ నిర్వాహకులు షేక్ సుభానినీ శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ మద్దిరాల గ్రామంలోనీ సుభాని నివాసానికి వెళ్లి పరామర్శించారు. శుభానికి గత నెల లో జరిగిన బైక్ యాక్సిడెంట్ లో కుమార్తెను కోల్పోవడమే కాకుండా కాలు,చేయి ఎముకలు కూడా బాగా దెబ్బ తిన్నాయి. మెరుగైన వైద్యం కోసం గుంటూరులోని ప్రైవేట్ హాస్పిటల్ లో వైద్యం చేయించుకుని ఇంటికి తిరిగి రావడంతో విషయం తెలుసుకొని తన ఇంటికి వెళ్లి పరామర్శించినన శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ఈ సందర్భంగా సుభానితో మర్రి మాట్లాడుతూ జరిగిన ప్రమాదం చాలా దురదృష్టకరమని ఇది తెలుసుకొని చాలా బాధపడ్డానని మరి రాజశేఖర్ అన్నారు. నువ్వు కూడా జరిగిన విషయాన్ని పదే పదే తలుచుకుని బాధపడవద్దని అది నీ ఆరోగ్యానికి చాలా ఇబ్బందగా,విధిరాతని మనం ఏం మార్చలేమని అన్నారు.నువ్వు ధైర్యంగా ఉండి త్వరగా కోలుకోవాలని మీ కుటుంబ సభ్యులకు అండగా ఉండాలని ఆయన అన్నారు. ఆయన వెంటమాలెంపాటి నరసింహారావు, మాలెంపాటి రామారావు,ఆరా సుభాని, షేక్ అబ్దుల్ నబీ,సయ్యద్ హిదయతుల్ల, షేక్ మహబుల్లా, కళ్యాణ్ ఎం కె,ప్రత్తిపాటి విజయ్,వేణు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు ఆహారం పంపిణీ



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ పిలుపుమేరకు బుధవారం వారి మిత్రులు ఏటుకూరి రత్నబాబు మరియు కుర్రా అప్పారావు ఆధ్వర్యంలో మాస్టర్ మైండ్స్ విద్యాసంస్థల ఎండీ మట్టుపల్లి మోహన్ సహకారంతో అమరావతి,క్రోసూరు, అచ్చంపేట మండల కేంద్రాల్లో 3000 మంది వరద బాధితులకు ఆహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ముంపు ప్రాంతాల్లో కూటమి ప్రభుత్వ క్యాడర్ ముందుకు వచ్చి వరద బాధితులకు తమ వంతు సహాయ సహకారాలను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు, ఉచితం గా మందులు అందించిన రోటరీ క్లబ్ సభ్యులు



**తెనాలి మేజర్ న్యూస్ :** వరద బాధితుల సహాయార్థం, భట్టిప్రోలు మండలం వెల్లటూరు,పరిసర లంకప్రాంతాలలో వరదలకు గురై ఇబ్బంది పడే వారికి అవసరమైన ఇంజక్షన్స్ టాబ్లెట్స్, తదితర 25,000/-రూపాయల మందులు వెల్లటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కి తెనాలి రోటరీ క్లబ్ ద్వారా అందించడం జరిగిందని, తరువాత కూడా వరద బాధితులకు ఏ సహాయం అందించటాని కైనా రోటరీ క్లబ్ ముందుంటుందని సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు ఈదర శ్రీనివాసరావు, కార్యదర్శి దేవయజనం మురళీకృష్ణ, ఈదర వెంకట పూర్ణ చంద్, నల్లూరి వెంకటేశ్వరరావు, రొటీరియన్ డాక్టర్ జీవన్ లత గారి ద్వారా డిస్టిక్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ విజయమ్మ గారికి అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో డాక్టర్ రామలక్ష్మి, మోటూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవాలి



**తాడికొండ, మేజర్ న్యూస్ :** తుపాను కారణంగా పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. కంతేరు గ్రామంలో తుఫాన్ వల్ల దెబ్బతిన్న పంటలను బుధవారం పరిశీలించారు. తుఫాన్ వల్ల రైతు పూర్తిగా నష్టపోయారని వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మెట్ట పంటలకు రూ.15000 మాగాణి భూములకు రూ.20000 పరిహారం చెల్లించాలన్నారు . తక్షణమే పంట అంచనాలను తయారు చేయాలన్నారు. ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు, సబ్సిడీపై పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు కోలుకోలేని దెబ్బ తిన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ముందుచూపుతో వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుర్రంకొండ సత్యానందం, సిపిఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాల శివ శంకర్ రావు, పలువురు రైతులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ విరాళం



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :** గత రెండు, మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాల వలన సంభవించిన వరదల కారణంగా ఆంధ్రప్రదేశ్‌లోని పలు చోట్ల, ముఖ్యంగా విజయవాడ మరియు గుంటూరు జిల్లాలలో జనజీవనం స్తంభించింది. పరిస్థితి చక్కదిద్దేందుకు ప్రభుత్వం అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నప్పటికి, తమ వంతు సహాయంగా వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ మరియు ఆ సొసైటీ అనుబంధ సంస్థల తరఫున అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్, కార్యదర్శి జాగర్లమూడి మురళీ మోహన్, మరియు ఇంజనీరింగ్ కళాశాల కార్యదర్శి రాయపాటి గోపాలకృష్ణ, కోశాధికారి డా.కృష్ణ ప్రసాద్ తమ చేతుల మీదుగా రూ .25 లక్షల చెక్కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు బుధవారం క్యాంపు కార్యాలయంలో అందచేసారు. గతంలో కూడా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు అనేక పర్యాయాలు నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ బాధితులకు తమ సహాయం అందచేసినదనీ చెప్పారు. ఈ సారి కూడా వరదల కారణంగా కనీస అవసరాలు లభించక అనేక ఇబ్బందులకు గురవుతున్నందున బాధితులను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి సహాయనిధికి చెక్కు రూపంలో అందచేయడమైనదని నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్ మరియు కార్యదర్శి జాగర్లమూడి మురళీమొహన్ తెలిపారు.

## కొండవీడు నగరవనం సందర్శన తాత్కాలికంగా నిలిపివేత



**యడ్లపాడు, మేజర్ న్యూస్ :** వర్షాల వలన కొండవీడు ఘాట్ రోడ్డులో కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్న దృష్ట్యా శుక్రవారం (6-9-24) వరకు కొండవీడు నగరవనం మూసివేయ బడుతుందని, ఘాట్ రోడ్డు కూడా మూసివేయబడింది అని సందర్శకులకు సమాచార నిమిత్తం తెలియచేస్తున్నట్లు జిల్లా అటవీ శాఖ అధికారి ఎన్.రామ చంద్రరావు తెలిపారు. కొండవీడు ఘాట్ రోడ్డు వెంబడి కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో, జిల్లా అటవీశాఖ అధికారి ఎన్.రామచంద్రరావు, ఆర్ అండ్ బి అధికారులతో కలిసి పరిశీలించారు... బండరాళ్ల ఘాట్ రోడ్డుకు అడ్డుగా ఉండడంతో డీఎఫ్‌వో ద్విచక్ర వాహనంపై కొండచరియలు విరిగిపడిన ప్రాంతాలను పరిశీలించారు. అటవీశాఖ సిబ్బంది సమన్వయంతో ఘాట్‌రోడ్డుపై ఉన్న బండరాళ్లను రేపటిలోగా తొలగించాలని ఆర్& బీ అధికారులను డీఎఫ్‌వో ఆదేశించారు... అనంతరం కొండవీడు నగరవనం ప్రాంతాన్ని సందర్శించిన డీఎఫ్‌వో అభివృద్ధి పనులపై సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. కాగా ఇటీవల కురిసిన వర్షాలకు కొండవీడు నగరవనంలోని మూడు చెరువులు (పుట్టాలమ్మ చెరువు, ముత్యాలమ్మ చెరువు, వెదుళ్ల చెరువు) నీటితో నిండిపోయా యన్నారు...డీఎఫ్ఓ క్షేత్ర పర్యటనలో వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్, కొండవీడు, ఆర్ & బీ అధికారులు, కొండవీడు నగరవనం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు ఆహార పదార్థాల సేకరణ

**పల్నాడు జిల్లా మెడికల్, మేజర్ న్యూస్**



విజయవాడ వరద బాధితుల సహాయార్థం మినరల్ వాటర్ బాటిల్స్, బిస్కెట్ ప్యాకెట్స్, బట్టలు, క్యాండిల్స్‌లను పల్నాడు జిల్లా వైద్య అధికారి రవి సేకరించారు. వీటిని విజయవాడ వరద బాధితులకు అందజేస్తామన్నారు. ఇందుకుగాను కలెక్టర్ , జిల్లా మెజిస్ట్రేట్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి కి బుధవారం అందజేశారు. అక్కడినుంచి విజయవాడ వరద బాధితులకు పంపిస్తారు.

# వరద బాధితులకు బాసటగా ఎమ్మెల్యే మోహమ్మద్ నసీర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి సూచనల మేరకు విజయవాడ వరద బాధిత ప్రాంతమైన ఒకటో వార్డు లోని ఆదర్శనగర్, కార్మిల్ నగర్ ,లెనిన్ నగర్ మొదలగు ప్రాంతాలలో రెండవ రోజు ముప్పు ప్రాంతాల్లో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి గారితో కలిసి గుంటూరు తూర్పు శాసనసభ్యులు మొహమ్మద్ నజీర్ పర్యటించి బాధితులకు భోజనం ప్యాకెట్లు ,పాల ప్యాకెట్లు, వాటర్ బాటిళ్లు, బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు. ప్రకృతి విలయానికి గజగజ వనికిన విజయవాడ వరద బాధితుల కన్నీటి గాథలు మానవత్వం ఉన్న ప్రతి మనిషిని కదిలించి వేస్తాయని, నీటికి తడిచి ఆరని బియ్యం, ఎండిన డొక్కతో ఎదురుచూస్తున్న పశువులు, ఎటు చూసినా కడు దయనీయంగా ఉన్న విజయవాడ నగరాన్ని చంద్రబాబు నాయుడు గారి పిలుపుమేరకు అనేక స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి మేమున్నామంటూ అందిస్తున్న సహాయక చర్యలు ఎంతో శ్లాఘనీ యమని ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. బాధితులకు పునరావస కేంద్రాల్లో భోజనం పాలు అందిస్తుంటే వారి కళ్ళు కృతజ్ఞతా భావంతో నిండి ఉంటున్నాయని, ఆపదలో ఉన్న మానవులకు సేవ చేయటం ఆ భగవంతునికి సేవ చేసినట్లేనని, వీరిని ఆదుకోవటం కోసం మరింత మంది ముందుకు రావాలని ఎమ్మెల్యే మోహమ్మద్ నసీర్ పిలుపునిచ్చారు. అశ్వమేధయాగం చేయడం కన్నా ఆకలిగా ఉన్న వారికి అన్నం పెట్టడం పుణ్యమని , ఈరోజు విజయవాడలో వరద బాధితులకు 14,500 లీ. పాలు, 14 వేల వాటర్ బాటిళ్లు, 5000 బిస్కెట్ ప్యాకెట్లు, పదివేల భోజన ప్యాకెట్లు, కొవ్వొత్తులు, దోమల అగరబత్తీలు, మొదలైనవి పంపిణీ చేయడం జరిగిందని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. పశువులకు 100 ఎందు గడ్డి కట్టలను అందజేయడం జరిగిందని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. ఈ రాష్ట్రం బాగుపడాలంటే బాబు ఉండాలని, బాబు గారి రాజనీతిజ్ఞత, పరిపాలన దక్షతతోనే ఇంత పెద్ద విపత్తును కూడా ఎదుర్కొనడం జరిగిందని ఎమ్మెల్యే మోహమ్మద్ నసీర్ అన్నారు.

# రోజా విజయవాడలో జరుగుతున్న సహాయక చర్యలు కనిపించడం లేదా

### జడ్పీ చైర్ పర్సన్ క్రిస్టీన హితవు



**గుంటూరు మేజర్ న్యూస్ :** ముంపు గురైన విజయవాడ నగరంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులు ఎమ్మెల్యేలు విరామం లేకుండా పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వారికి కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేస్తుంటే కళ్ళుండి చూడలేని కబోదిలా మాజీ మంత్రి ఆర్కె రోజా విమర్శలు చేయటం సరికాదని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెరహెని క్రిస్టిన విమర్శించారు బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ 74 సంవత్సరాల వయసులో కూడా విరామం అనేది లేకుండా ప్రజలందరికీ సాయం అందాలని తిరిగి యధాస్థితికి చేరుకోవాలని చంద్రబాబు నాయుడు మంత్రులు ఎమ్మెల్యేలు సహాయ సహకారాలు అందిస్తుంటే రోజా ఎక్కడో కూర్చుని ముఖ్యమంత్రిని డిప్యూటీ సీఎంను మంత్రులను విమర్శిస్తూ ఒక వీడియో రిలీజ్ చేయటం విడ్డూరంగా ఉందన్నారు బాధితులకు ఏం కావాలో అందిస్తున్న తెలుగుదేశం ప్రభుత్వాన్ని నాయకులను విమర్శించడం సరికాదు అన్నారు ఒక ఆహార ప్యాకెట్ను కూడా అందించలేని రోజా నువ్వా విమర్శించేది అని ఎద్దేవా చేశారు ఒక ప్లాన్ ప్రకారం ప్రతి వీధికి ఇన్చార్జిలను వేసి మంత్రులు ఎమ్మెల్యేలు ఐఏఎస్ ఐపీఎస్ లతో పాటు వివిధ శాఖల అధికారులు నిర్విరామంగా పనిచేస్తున్నారని ఇవన్నీ రోజాకు కనిపించలేదా అని ప్రశ్నించారు స్వయంగా ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ప్రజల మధ్య తిరుగుతూ వారికి ఏమి కావాలో వెంటనే ఏర్పాటు చేస్తున్న దృశ్యాలు రోజాకు కనిపించకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు ఒకవేళ రోజాకు కంటి చూపు మందగించి కళ్ళ మసకలు వచ్చాయేమోనని విమర్శించారు ప్రకృతి విపత్తులు ఆకస్మాత్తుగా సంభవిస్తాయని వాటిని ఎవరు ఆపలేరు అనే విషయాన్ని తెలియదా అని ప్రశ్నించారు మీ వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రకృతి విపత్తులు సంభవిస్తే మీరు హెలికాప్టర్లో పర్యటించడం తప్ప ఏం చేశారని ప్రశ్నించారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నీళ్లల్లో సైతం విజయవాడ మొత్తం కలియ తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటున్నారని ఒకసారి కళ్ళు తెరిచి చూడాలని హితవు పలికారు ఈ విధంగా సహాయక చర్యలు చేసి నట్టు చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయలేదన్నారు మంత్రులను అధికారులను పరిగెత్తిస్తూ ప్రజలకు ఏం కావాలో ఎప్పటికప్పుడు తెలుసుకుని సమకూర్చుతున్న ముఖ్యమంత్రిని వారి టీమును అభినందించాలి గాని విమర్శించకూడదని చెప్పారు. అసలు బుడమేరుకు గేట్లు లేవనే విషయాన్ని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తెలియకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు ఏదో ఒకటి మాట్లాడి ప్రజలను మభ్యపెట్టి చూడాలనుకుంటే ప్రజలు పిచ్చి వారు కాదని అన్నారు తమకందుతున్న సహాయ సహకారాలు పట్ల ప్రజలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని తెలిపారు మీ పార్టీ తరఫున ఒక ఆహార పొట్లం కూడా ఇవ్వలేని మీరు విమర్శలు చేయటం తగదని సూచించారు మరోసారి మీడియా ముందుకు వస్తే ప్రజలు మిమ్మల్ని ఇంకా చీదరించుకుంటారని చెప్పారు ఇప్పటికే విజయవాడలోని కొన్ని వార్డుల్లో ని ఇళ్లల్లో రోడ్లపై వరద నీరు పోయిన ప్రాంతాల్లో ఫైర్ ఇంజన్ల ద్వారా పేరుకుపోయిన బురదను మట్టిని తొలగిస్తున్నారని చెప్పారు యుద్ధ ప్రాతిపదికన అన్ని చర్యలు చేపడుతుంటే మతిభ్రమించిన మాటలు రోజా మాట్లాడుతుందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు ఇకనైనా బుద్ధి తెచ్చుకోవాలని హితవు పలికారు

# రోడ్డు ప్రక్కన చెత్త తొలగించండి మహాప్రభు : ప్రయాణికుల ఆవేదన





**పొన్నూరు, మేజర్ న్యూస్**

ఓ ప్రక్క అకాల వర్షాలతో అల్లాడుతున్న ప్రజలకు రోడ్డు ప్రక్కన వేస్తున్న చెత్త మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందాన తయారయింది. ప్రయాణిస్తున్న రోడ్డు అద్వానానికి తోడు రోడ్డుపక్క వేస్తున్న చెత్త దుర్గంధంతో ముక్కులు మూసుకొని ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రయాణికులు వాపోతున్నారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి పొన్నూరు నుండి చందోలు వెళ్ళ రోడ్డు. ఓ పక్క గుంటల మయంగా తయారయ్యి ప్రయాణం అతి కష్టంగా తయారైన పరిస్థితులలో మున్సిపాలిటీ వారు డంపింగ్ యార్డ్ లో వేయాల్సిన చెత్త రోడ్డు పక్కన వేసి చేతులు దులుపుకుంటూ ఉండటంతో దుర్గంధ మయంగా మారి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు. చెరుకుపల్లి రేపల్లె కనగాల చందోలు తదితర గ్రామాలకు చేరుకోవాలంటే డంపింగ్ యార్డ్ మీదుగా పోవాల్సిందే అయితే ఇప్పటికే అధ్వానంగా గుంటలమయంగా మారిన రోడ్డు ప్రయాణం నరకమయంగా మారి కలిగిస్తూ ఉంటే మరో ప్రక్క మున్సిపాలిటీ వారు రోడ్డు పక్కన వేసే చెత్త దుర్గంధ భరితంగా మారటం తో పాటు అనేక రోగాలకు కారణం అవుతుందని ప్రయాణికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ వారు స్పందించి వెంటనే రోడ్డు ప్రక్కన వేసిన చెత్తను ఎత్తివే యా లని ప్రయాణికులు వాపోతున్నారు. దీనికి తోడు దగ్గరలో ఉన్న 12వ వార్డు ప్రజలు దుర్గంధ భరితంగా మారిన వాతావరణంతో అనేక రోగాల బారిన పడుతున్నారని వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యలను పట్టించుకోని అధికారులు ఇప్పటికైనా మత్తు నిద్ర మాని ప్రజా సమస్యల పట్ల దృష్టి సారించాలని ప్రజలు ప్రయాణికులు కోరుతున్నారు. ఇప్పటికైనా స్పందించి మున్సిపల్ అధికారులు మురుగు చెత్తను ఎత్తివేస్తారని ఆశిద్దాం.